


నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్తా పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మంగళవారం 03-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 286 రూ॥ 6.00









# తెలంగాణలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్!

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

## కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో గట్టి పునాదులు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## సీఎం రేవంత్ రెడ్డి మూలంగానే సాధ్యమౌతుందంటున్న విశ్లేషకులు.

- తెలంగాణ లో ప్రత్యర్థి పార్టీలకు చోటు లేకుండా చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.
- ఎంతో బలంగా ఉందనుకున్న బీఆర్ఎస్ ను ముప్పు తిప్పలు పెడుతున్నాడు!
- దేశమంతా వెలుగుతున్న బీజేపీ ని ఎదగకుండా చేస్తున్నాడు!
- ప్రాంతీయ పార్టీ గా బీఆర్ఎస్ కు బలం ఉన్నా బీజేపీ కి చోటు లేకుండా చేస్తున్నాడు.
- మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ ప్రభావం ఉంటుందని అందరూ అనుకున్నారు!
- జూబ్లీహిల్స్ లో బీజేపీకి డిపాజిట్ రాకుండా చేశాడు.
- పంచాయతీ ఎన్నికలలో పల్లెల్లో కూడా బీజేపీ లేదని నిరూపించాడు.
- మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ ని ముందుకు రాకుండా కట్టడి చేశాడు.
- ప్రధాని మోడీ వచ్చి మోరీలు బాగుచేస్తాడా అని సంచలన వ్యాఖ్యలు సీఎం రేవంత్ చేశారు.
- ఒక్క మాటతో బీజేపీ పరువు మొత్తం తీశాడు.
- మున్సిపాలిటీలకు కేంద్రం చేసేదేమి లేదని చెప్పకనే చెప్పాడు.
- బీజేపీని కోలుకొని దెబ్బ తీశాడు.
- పల్లె, పట్టణాలకు కేంద్రం నిదులే అని బీజేపీ చేసిన ప్రచారాన్ని తిప్పికొట్టాడు!
- తెలంగాణా సెక్యూలర్ రాష్ట్రమని నిరూపించి కాంగ్రెస్ ను గెలిపించుకున్నాడు.

## రేవంత్ రెడ్డి రాజకీయం అర్థం కాకా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

తెలంగాణ రాజకీయాల్లో ఎదురు లేని నాయకుడుగా సిఎం. రేవంత్ రెడ్డి ప్రఖ్యాతిగాంచారని చెప్పకతప్పదు. పార్టీని పదేళ్ల తర్వాత కష్టపడి అధికారంలోకి తీసుకురావడమే కాదు, ఆ పార్టీని కూడా తెలంగాణలో ఎదురు లేని పార్టీగా, తిరుగులేని పార్టీగా సిఎం. రేవంత్ బలోపేతం చేస్తున్నారు. గత ఎన్నికల్లో గెలిచినప్పటికీ, ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తూ మరింత బలమైన పునాదులు వేస్తున్నారు. రేవంత్! నిజం చెప్పాలంటే ప్రతిపక్షాలకు ఇవి తెలంగాణ రాజకీయాల్లో ఊహించని పరిణామాలుగా మారిపోయాయి. ఇదే సందర్భంలో ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఆశలన్నీ పదే పదే గల్లంతు! చేస్తూ దెబ్బ మీద దెబ్బ కొడుతున్నారు. బిఆర్ఎస్‌లో ఎన్నికలంటే భయం పుట్టేలా చేస్తున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికకు ముందు ఎన్నికలంటే బిఆర్ఎస్ కాలు దువ్వుతూ వుండేది. ఎప్పుడైతే జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ కోల్పోయిందో అప్పటి నుంచి ఎన్నికలంటే ఆ పార్టీకి భయం పట్టుకునేలా చేశారు. దాంతో జూబ్లీహిల్స్ ఎన్నికల ముందున్న జోష్ బిఆర్ఎస్ లేకుండాపోయింది. దాని వెంటనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ సిఎం. రేవంత్ ఒంటి చేత్తో గెలిపించారు. ఆ ఎన్నికల్లో గులాబీ మరింత వాడిపోయింది. ఆ వెంటనే జరిగిన మున్సిపల్ ఎన్నికలతో ముందుకు వెళ్తుందనుకున్న కారు అక్కడే ఆగిపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైనా పార్లమెంటు ఎన్నికలతో బిఆర్ఎస్ మరింత పతనానికి ముహూర్తం బలంగా పడింది. ఇకపోతే తెలంగాణలో బిజేపికి జనం ఆదరణ బాగా కరువైందనే చెప్పాలి. పార్లమెంటు ఎన్నికల్లో మోడీ మానియాతో ఎంపిల గెలుపు సాధ్యమైంది. కాని సొంతంగా బలమున్న నాయకులు ఎవరూ లేరనేది పంచాయితీ, మున్సిపల్ ఎన్నికలతో తేలిపోయింది. కేవలం పార్టీ పేరుతోమాత్రమే రాజకీయాలు చేస్తున్నారనే విషయం అర్థమైపోయింది. పైగా పార్టీ పెద్దల ఆశీస్సులతోనే ఆ పార్టీ నాయకులు పదవులు పొందుతున్నారు. బిజేపి నాయకులు ఈ రెండున్నరేళ్ల కాలంలో చేసిన ప్రజా ఉద్యమాలులేవు..ప్రజలకు చేరువయ్యింది లేదు. పైగా ఎనమిది మంది ఎంపిలలో ఐక్యత లేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ గ్రాఫ్ రాకెట్‌లా దూసుకుపోతోంది. వరుస విజయాలతో కార్యకర్తలకు మంచి కిక్ వస్తోంది. పంచాయితీ ఎన్నికలకు ముందు కార్యకర్తలు భయపడ్డారు. సిఎం. రేవంత్‌రెడ్డి ఆత్మవిశ్వాసంతో ముందుకొచ్చారు. ఇప్పుడు ఎన్నికలంటే సై అంటే సై అంటున్నారు. ఒక పార్టీ బలపడాలన్నా, నీరు గారిపోవాలన్నా ఆ పార్టీకి చెందిన నాయకుల ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని సిఎం. రేవంత్‌రెడ్డి పదే పదే నిరూపిస్తున్నారు. నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కార్యకర్తలకు ధైర్యం నింపుతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో తనకు ఎదురులేదని నిరూపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి తన నాయకత్వంలో తెలంగాణలో తిరుగులేకుండా చేస్తున్నారు. అన్ని పార్టీలను ప్రజల దీవెనతో తొక్కేస్తున్నారు. ఒక రకంగా లేవకుండా చేస్తున్నారు. తన రాజకీయ విజయాల పరంపర కొనసాగిస్తున్నారు. తాను ఏం చేయదల్చుకున్నారో అదే చేస్తున్నారు. ప్రజలను తన వైపు తిప్పుకుంటున్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు చెప్పి కాంగ్రెస్‌ను గెలిపించారు. నాయకులందరినీ ఏక తాటి మీదకు తెచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించుకున్నారు. ఇక్కడ సిఎం. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఎదిగిన తీరు కూడా ఒకసారి మననం చేసుకోవాలి. ఆనాడు ఆయనను పార్టీలో నెగలనిస్తారా? అని అందరూ అనుకున్నారు. సీనియర్లతో సర్దుకుపోగలరా? వారిని మెప్పించగలరా? అని కూడా అనుకున్నారు. అందరి ఆలోచనలు సిఎం.రేవంత్‌రెడ్డి పటాపంచెలు చేశారు. మంత్రి కోమటి రెడ్డి, ఆయన సోదరుడు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఇటు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యేజగ్గారెడ్డి, మరో మాజీ ఎంపి. మదుయాష్కీగౌడ్, సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు లాంటి వారు రేవంత్‌ను ముందుకు వెళ్లకుండా, వెనక్కి రాకుండా రాజకీయాలు చేశారు. అయినా రేవంత్ రెడ్డి అన్నీ దిగమింగుకున్నారు. జగ్గారెడ్డి లాంటి వారు ఎన్ని మాటలన్నా , సోదర సమానులు అంటే అందులో తప్పులేదులే సుర్దుకుపోయారు. మొత్తం మీద ఎన్ని అవాంతరాలు పార్టీలో ఎదురైనా సరే పార్టీని గట్టెక్కించారు. గెలిపించారు. సిఎం. అయ్యారు. అప్పుడు కూడా ఎక్కడో రాజకీయ విభేదాలు కనిపిస్తూనే వున్నాయి. కాని రాను రాను సిఎం. రేవంత్‌రెడ్డి రాటుదేలిన విధానం సామాన్యమైంది కాదు. ఇప్పుడు తెలంగాణలో అత్యంత బలమైన రాజకీయ నాయకుడుగా సిఎం. రేవంత్‌రెడ్డి ఎదిగారు. కాంగ్రెస్‌పార్టీని అన్ని ఎన్నికల్లోనూ గెలిపిస్తూ వస్తున్నారు. రాజకీయ చాణక్యం చూపిస్తున్నారు. ఇప్పటికీ అనేక రకాల విమర్శలు ఆయన ఒక్కడే ఎదుర్కొంటున్నారు. ప్రతిపక్షం నుంచి రేవంత్ మీద వస్తున్న ఆరోపణలకు ఏ ఒక్క మంత్రి సమాధానం చెప్పరు. ప్రతిపక్షాన్ని కౌంటర్ చేయరు. ప్రతిపక్షాలు కూడా ఏ ఒక్క మంత్రిపై విమర్శలు చేయరు. అటు బిజేపి అయినా, ఇటు బిఆర్ఎస్ అయినా సరే టార్గెట్ ఒక్కరే. సిఎం. రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా సాగే రాజకీయాలే. అయినా వాటిని ఒకే ఒక్కడుగా ఎదుర్కొంటున్నారు. ఎదురొడ్డి నిలుస్తున్నారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఓ వైపు కాంగ్రెస్ పార్టీకి ఆక్సీజన్ అందిస్తూ సిఎం. రేవంత్ ముందుకు సాగుతుంటే , ఆ కుర్చీ కోసం ఎదురుచూస్తున్న నాయకులు అరడజను వున్నారు. ఆ విషయం సిఎం.రేవంత్‌రెడ్డికి తెలుసు. అందుకే ఏ ఇతర నాయకుడు తన స్ధాయికి రాకుండా చూడా సిఎం. రేవంత్ చూసుకుంటున్నాడు. పార్లమెంటు ఎన్నికల ప్రచారం, నిర్ధేశం ఆయనే చూసుకున్నారు. తర్వాత జరిగిన ఉప ఎన్నికలను తన భుజనా మోశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవలేమని కాంగ్రెస్‌నాయకులే చేతులెత్తేసిన జూబ్లీహిల్స్‌ను గెలిపించుకున్నారు. వరుసగా వారం రోజుల పాటు ప్రచారం చేసి, జనం నాడినీ కాంగ్రెస్ వైపు తిప్పుకున్నారు. ఒక వేళ గెలిస్తే అదే గొప్ప అనుకునే సందర్భం నుంచి 25వేల మెజార్టీని తెచ్చేలా చేశారు. రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగడానికి ముందు అసలు కాంగ్రెస్‌కు ఆశలే లేవు అనే దశ నుంచి ఊహించని మెజార్టీతో గెలిచే దాకా కృషిచేశారు. పంచాయితీ ఎన్నికలా కష్టం. ఓ వైపు ఎరువులు అందక రైతులు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారు. ఇప్పుడు ఓట్లు అడిగితే కొడతారు? అనే దశలోనే ఎన్నికలకు వెళ్లి, మెజార్టీ సర్పంచ్‌లు గెలిపించుకున్నారు. పాజిటివ్ టాక్ వున్నప్పుడు గెలిపించుకోవడంలో ఏం మజా వుంటుంది? అనుకున్నారో ఏమో? గాని ముందుకెళ్లారు. అయితే సిఎం.రేవంత్‌రెడ్డికి తెలుసు. రైతులు తెలంగాణలో, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆనందంగానే వున్నారన్న నమ్మకం వుంది. బిఆర్ఎస్ పార్టీ పనిగట్టుకొని చేసే ప్రచారమంతా వాట్సాప్, సోషల్ మీడియాలోనే వుందని ఆయన గ్రహించారు. ఎన్నికలకు వెళ్లారు. బిఆర్ఎస్‌ను జనమే ముంచేశారు. రైతులే బిఆర్ఎస్‌ను ఆదరించలేదు. అంతే ధైర్యంగా మున్సిపల్ ఎన్నికలకు వెళ్లారు. అందరూ అనుమానించారు. ఆరు గ్యారెంటీలు సమస్యలౌతాయనుకున్నారు. కాని ఏం జరిగింది. ఇప్పుడు కూడా ఆ ఎన్నికలను సిఎం. రేవంత్ రెడ్డి ఒక్కరే భుజాల మీద మోశారు. 90శాతం మున్సిపాలిటీలు గెలిపించుకున్నారు. ఆఖరుకు హంగ్‌ను కాంగ్రెస్ అనుకూలం చేశారు. తెలంగాణలో ఎదరులేని నాయకుడుగా రేవంత్‌రెడ్డి ఎదిగారు. దటీజ్ రేవంత్ అని అనిపించుకుంటున్నారు. అదిష్టానం కూడా రేవంత్ రాజకీయాన్ని చూసి ఆశ్చర్యపోతోంది. అబ్బురపడుతోంది.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....


మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మంగళవారం 03-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 286 రూ॥ 6.00





# ఇంకా ముగియని కవిత న్యాయ పోరాటం!

## దిగువ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888




- వెంటాడుతున్న మనీలాండరింగ్ కేసు
- బీఆర్ఎస్ నాయకత్వంతో తీవ్ర విభేదాలు

- అన్నను, బంధువులను దూరం చేసుకుంటున్న కవిత
- ఒకపక్క న్యాయపోరాటం మరోపక్క కొత్త పార్టీ నిర్మాణం
- కేసీఆర్‌ను ధిక్కరించి వెళ్లిన నాయకులు ఎవరూ ఎదగలేదు
- కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఇంకా త్రిశంకు స్వర్గంలోనే
- కవిత నిర్ణయం ఎంతవరకు సమంజసమో కాలమే తేల్చాలి

**హైదరాబాద్, నేటిధాత్రి:**
దేశాన్ని కుదిపేసిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించి, సీబీఐ పేర్కొన్న 23 నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ స్పెషల్ రోజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జితేందర్‌సింగ్ ఫిబ్రవరి 27నతీర్పు చెప్పడం, ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టులో కేసు దాఖలు చేయడం వెంట వెంటనే జరిగిన పరిణామాలు. ఈ కేసులో "సౌత్ గ్రూప్" అని సీబీఐ పేర్కొనడాన్ని న్యాయ మూర్తి తీవ్రంగా తప్పుపట్టారు. అసలు సరైన ఆధారాలు లేకుండా కేసు ఫైల్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, ఒక ప్రాంతానికి వర్తించేలా పేర్కొనడం సరైంది కాదని స్పష్టం చే స్తూ, ఈ కేసు విచారించిన సీబీఐ అధికారిపై శాఖాపరమైన విచారణ జరపాలని ఆదేశించడం తీర్పులోని కీలక పరిణామం. కాగా రోజ్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన వారిలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత కూడా వున్నారు. దిగువ కోర్టులో సీబీఐకి ఎదురుదెబ్బ తగిలినప్పటికీ దీనికి సంబంధించిన మనీలాండ రింగ్ కేసు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో ఇంకా కొనసాగుతుండటం గమనార్హం.

ప్రస్తుతం ఈడీ విచారిస్తున్న మనీలాండరింగ్ కేసుకు ఆధారంగా పనిచేసే సీబీఐ దాఖలు చేసిన "ప్రిడికేట్ అఫెన్స్" కేసును ప్రత్యేక రోజ్ అవెన్యూ కోర్టు కొట్టేయడంతో ఈడీ విచారణ బలహీన పడే అవకాశముంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం మనీలాండరింగ్ కేసు నిలబడా లంటే ముందు ఒక "షెడ్యూల్ నేరం" (ముందస్తు నేరం) జరిగివుండాలి. ఈ నేపథ్యంలోనే సీబీఐ ఢిల్లీ హైకోర్టులో కేసు దాఖలు చేసిందని భావించాలి. ఇదిలావుండగా తాజా తీర్పు కల్వకుంట్లకవితలో పూర్తి ఉత్సాహాన్ని నింపిందన్నది సుస్పష్టం. తాను ఏ తప్పు చేయలేదని, ఈ కేసులో కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తానని గతంలో చెప్పినట్టే జరిగిందని ఆమె తన అభిమానులకు ఆనందంగా చెప్పడం సహజమే. 2025 సెప్టెంబర్‌లో ఆమె బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఇటీవల తెలంగాణలో పర్యటించిన తర్వాత, తాను వచ్చే మే నెలలో కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. తాను తిరిగి బీఆర్ఎస్‌లో చేరే ప్రసక్తే లేదని కుండబద్దలు కొట్టారు. తాను న్యాయపోరాటం చేస్తున్న సమయంలో తన సోదరుడు కేటీఆర్, ఇతర కుటుంబ సభ్యు లు తనను ఒంటరిగా వదిలేశారని ఆరోపించారు. అంతేకాదు లిక్కర్ స్కామ్ వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలైందని పేర్కొన్న కేటీఆర్ సోషల్ మీడియా పోస్ట్‌ను కవిత తీవ్రంగా వ్యతిరేకించారు. ఓటమికి పార్టీ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈవిధమైన ఆరోపణలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పార్టీ నిర్లక్ష్య విధానాలు, అహంకారం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులకు తిరిగి పార్టీ టిక్కెట్లు ఇవ్వడం ఇందుకు ప్రధాన కారణమని ఆమె ఎదురుదాడికి దిగారు. తాను జైల్లో వున్నప్పుడు కేసీఆర్ లేదా కేటీఆర్‌లు తనకు మద్దతుగా ఒక్క ప్రకటన కూడా చేయలేదని, బీఆర్ఎస్ సోషల్ మీడియా టీమ్ తనపై దుష్ప్రచారం చేసినప్పుడు వీరు కనీసం ఒక్కమాట కూడా మాట్లాడలేదని గుర్తుచేశారు. అందువల్లనే సొంత పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని తెగేసి చెప్పారు. అయితే ట్రైల్ కోర్టులో తీర్పు అనుకూలంగా వచ్చినా ఇప్పుడు సీబీఐ ఢిల్లీ హైకోర్టులో అప్పీలు చేయడంతో, ఈ కేసుకు సంబంధించి న్యాయపోరాటం ముగిసినట్టు కాదన్నది స్పష్టమైంది. రేపు హైకోర్టు తీర్పు ఎట్లా వస్తుందనే దానిపై కల్వకుంట్ల కవిత రాజకీయ భవి తవ్యం ఆధారపడివుంటుంది. ప్రస్తుతానికైతే తాను స్వచ్ఛంగా బయటకు వచ్చానని ప్రచారం చే సుకోవడానికి కవితకు వీలుకలిగింది.

ఇప్పుడు రాజకీయంగా తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి గతంలో తాను ఆరోపణలు చేసిన హరీష్‌రావు, సంతోష్‌రావులపై దాడులను కవిత మరింత ఉధృతం చేయవచ్చు. కేసీఆర్‌కు తెలి యకుండా వీరు పెద్దఎత్తున అక్రమ ఆస్తులను కూడబెట్టుకున్నారని ఆమె గతంలో ఆరోపించారు. అంతేకాదు హరీష్‌రావు, సంతోష్‌రావులిద్దరూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చేతులు కలిపి, తనను, తండ్రి కేసీఆర్‌ను టార్గెట్ చేసారని కూడా ఆరోపించారు. కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చిన నేపథ్యంలో కేటీఆర్ తెలిపిన శుభాకాంక్షలకు ఆమె పెద్దగా స్పందించకపోవడం గమనార్హం.అం తేకాదు, వచ్చే మేనెలలో "సామాజిక తెలంగాణ", "యువత సాధికారత" ప్రాధాన్యతగా కొత్త పార్టీని పెట్టబోతున్నట్టు ప్రకటించడం ద్వారా ఆమె బీఆర్ఎస్‌పై రాజకీయ యుద్ధాన్ని ప్రకటించినట్లయింది. ఒకవేళ హైకోర్టులో కూడా తీర్పు అనుకూలంగా వస్తే ఆమెలో ఆత్మవిశ్వాసం మరింత ఇనుమడించి, ""నైతిక విజయం" పేరుతో ఆమె ప్రజల్లోకి మరింతగా వెళ్లడానికే ప్రయత్నిస్తారు. అంతేకాదు బీఆర్ఎస్‌లోని అసంతృప్తులు ఆమె పెట్టే కొత్తపార్టీవైపు మొగ్గుచూపే అవకాశముం టుంది. అంతేకాదు ఇక తన బంధువు హరీష్‌రావును నేరుగా ఢీకొనేందుకు సిద్దిపేట లేదా బోధన్ నుంచి వచ్చే ఎన్నికల బరిలో దిగే అవకాశాలున్నాయి. ఈ రెండు స్థానాలు హరీష్‌రావుకు పెట్టని కోట వంటివి! అంతేకాదు బీఆర్ఎస్ లీగల్ మెషినరీ సహాయం లేకుండా ఆమె హైకోర్టులో విజయం సాధిస్తే ఇక బీఆర్ఎస్‌కు, తన తండ్రి నాయకత్వానికి పూర్తిగా బ్రేకప్ చెప్పినట్టే అవు తుంది. కానీ ప్రస్తుతానికి ఈడీ కేసు కొనసాగుతుండటం, హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో తాను పూర్తిగా కడిగిన ముత్యమని ప్రచారం చేసుకొనే వీలు కవితకు వుండదు. అంటే న్యాయపరమైన విచారణ నుంచి విముక్తి పొందినట్టు కాదు! ఒకవేళ హైకోర్టులో కవిత కు అనుకూలంగా తీర్పు వచ్చినా, సీబీఐ సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశాలే ఎక్కువ! అందువల్ల కవిత రాజకీయ భవితవ్యం ఇంకా కొన్నేళ్లపాటు సందిగ్ధంలో కొనసాగక తప్పదు. ప్రస్తుతం కేసు హైకోర్టులో వున్నందువల్ల "ప్రిడికేట్ అఫెన్స్" చట్టపరంగా మళ్లీ యాక్టివ్‌గా వున్నట్టే భావించాలి. ఇటువంటి పరిస్థితిలో కవిత కొత్త పార్టీని ప్రకటించినా, తటస్థ ఓటర్లను లేదా విశ్వసనీయ నాయకులను పార్టీకి అనుకూలంగా మలచుకోవడం కష్టం. తన ఆర్థిక వనరులను పూర్తిగా సుప్రీంకోర్టులో న్యాయపోరాటాలకే వెచ్చించాల్సి రావచ్చు. ఇది క్షేత్రస్థాయిలో ఆమె పెట్టాలనుకుంటున్న "సామాజిక తెలంగాణపార్టీకి" అవరోధంగా మారగలదు.

ఒకవేళ హైకోర్టు తీర్పు ప్రతికూలంగా వస్తే ఆమెను పార్టీనుంచి సస్పెండ్ చేయడం న్యాయమైన చర్యగా బీఆర్ఎస్ (కేటీఆర్, హరీష్‌రావు) ప్రచారం చేయవచ్చు. ముఖ్యంగా ఈ అవినీతి కార ణంగానే ఆమెను పార్టీనుంచి సస్పెండ్ చేశామని వీరు సమర్థించుకోవడం మొదలుపెడతారు. ఇక కాంగ్రెస్, బీజేపీ నాయకులు వ్యతిరేక ప్రచారం ముమ్మరం చేయడం వల్ల, కవిత కోరుకుంటున్న రాజకీయంగా "క్లీన్ ఇమేజ్" దెబ్బతినే ప్రమాదముంది. ఇక ఈ న్యాయప్రక్రియ పూర్తయ్యే సరికి సంవత్సరాలు గడిచిపోవడంవల్ల అప్పటివరకు "నిందితురాలు" అనే పేరును భారంగా మోయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవేళ నేరం రుజువై శిక్ష పడితే పొలిటికల్ కెరీర్ దెబ్బతినవచ్చు. ప్రస్తుతానికి ఆమె "తెలంగాణ గొంతుకను నొక్కేయడానికే" కేంద్రం కుట్ర పన్నుతోంద న్న అంశాన్నే ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తారు.

విచిత్రమేమంటే రెండు విభిన్న కేసుల్లో జైళ్లకు వెళ్లినప్పటికీ కవితకు, డీఎంకే నాయకురాలు కనిమెళి అనుభవాల్లో కొన్ని సారూప్యతలు కనిపించడం గమనార్హం. కవిత లిక్కర్ కేసుకు సంబం ధించి రూ.100 కోట్ల స్కామ్‌లో అభియోగాలు ఎదుర్కొనగా, కనిమొళి తమ కుటుంబానికి చెందిన కలైగ్నార్ టీవీకి సంబంధించి రూ.200 కోట్ల స్కాంలో అభియోగాలు ఎదుర్కొన్నారు. కవిత 5నెలల పాటు తిహార్ జైల్లో గడపగా, కనిమొలి ఆర్నెల్లు ఇదే జైల్లో వున్నారు. అంటే న్యాయపరం గా వీరు ఎదుర్కొన్న సమస్య ఒక్కటే అయినా, కనిమొళి డీఎంకేకు పూర్తి విధేయంగా వున్నారు. అదే కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయ్యారు. తిహార్ జైలు నుంచి వచ్చిన తర్వాత కనిమొళికి ఆమె సోదరుడు స్టాలిన్ ఘనంగా స్వాగతం పలికారు. తర్వాతి కాలంలో ఆమెను లోక్‌సభకు పంపడం ద్వారా ప్రమోషన్ లభించింది. ఆవిధంగా ఆమెకు రాజకీయ సానుకూలత ఏర్పడింది. 2017 లో కనిమొళిని సీబీఐ కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. కానీ కవిత పరిస్థితి పూర్తి భి న్నం. సీబీఐ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఇప్పుడు పార్టీ సపోర్ట్ లేదు. పైగా తన అన్నపైనే తీవ్రవిమర్శలు చేశారు. హరీష్‌రావు, సంతోష్‌రావులపై తీవ్రంగా విరుచుకు పడుతున్నారు. అందువల్ల ఆమె రాజకీ యంగా ఒంటరి పోరాటం చేయకతప్పదు. ఇదే సమయంలో లీగల్ పోరాటం ఇంకా ముగియలేదు. అందువల్ల తాను "కడిగిన ముత్యం" అని పూర్తిస్థాయిలో ప్రచారం చేసుకోవడం న్యాయపోరాటం పూర్తయ్యే వరకు కొంచెం ఇబ్బందికరమే! అయితే తన పార్టీ నిర్మాణం విషయంలో ఇప్పటికే కవిత ప్రశాంత్ కిషోర్‌ను చాలాసార్లు సంప్రదించినట్టు వార్తలు వచ్చాయి. పోయిన మున్సిపల్ ఎన్నికల్లో ఆమె సంస్థ తెలంగాణ జాగృతి దాదాపు 40 మున్సిపల్ వార్డు స్థానాల్లో మద్దతు పలుకగా, వారు విజయం సాధించడంతో, ప్రజల్లో తనకు అభిమానం పెరుగుతున్నదన్న ఉద్దేశంతో కవిత వున్నారు. కానీ గతంలో కేసీఆర్‌ను వ్యతిరేకించి బయటకు వెళ్లిన నాయకులు ఎవ్వరూ రాజకీయంగా నిలదొక్కుకున్న దాఖలాలు లేవు. పార్టీ మారిన ఈటెల రాజేందర్ పరిస్థితి బీజేపీలో ఎట్లా వున్నదో తెలిసిందే. కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేల భవిత వ్యం ఇప్పుడు త్రిశంకుస్వర్గంలో వుంది. కవిత సొంతంగా పార్టీ పెట్టాలనుకుంటున్నారు కనుక, కొత్త పార్టీ నిర్మాణం, కేడర్‌ను విస్తరించుకోవడం, ఆర్థికపరమైన మద్దతు వంటి ఎన్నో అడ్డంకులను ఎదుర్కొనాల్సి వుంటుంది. ఇవన్నీ సమకూర్చుకున్నా, రాష్ట్రస్థాయి నాయకురాలిగా ఆమెకు ఇప్పటివరకు ఇమేజ్ లేదు. ఎక్కడికక్కడ బలమైన స్థానిక నాయకులను ఎదుర్కొని పార్టీని నిర్మించడం అంత తేలికైన పనికాదు. పద్నాలుగున్నరేళ్లు అలుపెరుగని పోరాటం చేసి, చివరకు చావు అంచువరకు వెళ్లిన కేసీఆరే రెండు టర్మ్‌లకు మించి అధికారంలో లేరు. తండ్రిచాటు బిడ్డగా వున్న కవిత ఇప్పుడు సొంతంగా పార్టీ పెట్టి దానికి నారు, నీరు పోసి జాగ్రత్తగా అభివృద్ధి చేయడంచెప్పుకున్నంత తేలిక కాదు. గొప్ప ఛరిష్మా కలిగిన చిరంజీవి, పవన్ కళ్యాణ్, ఇప్పుడు తాజాగా తమిళ నాడుకు చెందిన స్టార్ విజయ్‌లే తల్లక్రిందులవుతున్నారు. పోగైన జనాభాలో ఎంతమందిఓట్లు వేస్తారో తెలియని పరిస్థితి! అక్కడిదాకా ఎందుకు కేటీఆర్, హరీష్‌రావులు బీఆర్ఎస్ కోసంఎంతగా కష్టపడుతున్నారో మనకు తెలిసిందే. ఈ విశ్లేషణ నేపథ్యంలో కవితది తొందరపాటు నిర్ణయమా లేక నిజమైన నాయకత్వ లక్షణాన్ని పుణికి తెచ్చుకున్న నిర్ణయమా అన్నది భవిష్యత్తే తే ల్చగలదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 03-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 286 రూ॥ 6.00




- బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు
- ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
- మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్
- శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్



# మోడీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి



వికారాబాద్, నేటిధాత్రి:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీసీసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే

## డీసీసీ అధ్యక్షులకు రాహుల్ మార్షల్ ఆర్ట్స్ క్లాస్

వికారాబాద్, నేటిధాత్రి:

డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు.

నాయకులు తమ అహంకారాన్ని పక్కన పెట్టి పని చేయాలని రాహుల్ సూచించారు. ఈగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న వారిని గుర్తించాలని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐసీసీ అగ్రనేత వివరించారు.

పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని.. ఇరాన్ వెనక చైనా, రష్యా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ పూర్తిగా సరెండర్ అయ్యారని.. ట్రంప్‌కు వ్యతిరేకంగా మోదీ పని చేయలేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు ముగియడంతో కాసేపట్లో వికారాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శంషాబాద్ వెళ్లనున్నారు రాహుల్ గాంధీ. అక్కడి నుంచి ఏఐసీసీ అగ్రనేత ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

## రాజ్యసభ సభ్యుల ఎంపికపై కీలక చర్చ.. తెరపైకి పలువురి పేర్లు

వికారాబాద్, నేటిధాత్రి:

వికారాబాద్ వేదికగా జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై పార్టీ అగ్రనేతలు మధ్య సోమవారం కీలక చర్చ జరిగింది. సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయని బలమైన నేతలకు ఈ సీట్లు కేటాయించాలనే అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఎంపీల రేసులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లను ఈ సందర్భంగా వారు ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

రెండు రోజుల్లో రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించేలా పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ రాజ్యసభ సభ్యుల ఎంపికపై జరిగిన చర్చలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీని తమిళనాడు నుంచి రాజ్యసభకు పంపేందుకు తెలంగాణ నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

### ఇంతకీ రాజ్యసభ ఎన్నికలు ఎప్పుడూ..?

2026, ఫిబ్రవరి 18వ తేదీన రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసింది. 10 రాష్ట్రాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఈ స్థానాలు ఖాళీ



కానున్నాయి. ఆ జాబితాలో తెలంగాణ నుంచి 2 స్థానాలు ఖాళీ కానున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పదవులు ముగియనున్నాయి. వీరి పదవి కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీల ఎన్నిక అనివార్యమైంది.

### రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్.. కీలక తేదీలు:

నోటిఫికేషన్ విడుదల: ఫిబ్రవరి 26.

నామినేషన్ల దాఖలు చేసే చివరి తేదీ: మార్చి 5.

నామినేషన్ల పరిశీలన: మార్చి 6.

నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 9.

పోలింగ్: మార్చి 16, 2026 (ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు)

ఓట్ల లెక్కింపు: మార్చి 16, 2026 సాయంత్రం 5 గంటలకు (పోలింగ్ ముగిసిన వెంటనే.. అనంతరం గెలిచిన అభ్యర్థుల ప్రకటన)

## రాహుల్‌గాంధీ.. రూ.1000 కోట్ల వసూలుకు వచ్చారా..? : కేటీఆర్

హైదరాబాద్ , నేటిధాత్రి:

లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్టు చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించు



కుంది. ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. 'హలో రాహుల్‌గాంధీ.. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఏటీఎం అయిన తెలంగాణకు స్వాగతం' అంటూ వెల్‌కమ్ చెప్పారు. 'మీరిప్పుడు సీఎం దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేసుకోవడానికి వచ్చారా..?' అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. 'పనిలోపనిగా మీరు 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 ఇతర వాగ్దానాల పురోగతిని సమీక్షించడంపై కూడా కొంచెం శ్రద్ధ పెట్టండి' అని సూచించారు.

# ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి



- ప్రభుత్వ సేవల్లో లోపం రాకుండా చూడాలి
- బాణాసంచా ప్రమాదంపై శివకాశికి వెళ్లి స్టడీ
- అధికారులకు సీఎం చంద్రబాబు సూచన

అమరావతి, నేటిధాత్రి:

ప్రభుత్వ సేవలపై ప్రజలు సంపూర్ణంగా సంతృప్తి చెందాల్సిందేనని, అధికారులు ఆ మేరకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారుల తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని తేల్చిచెప్పారు. ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 శాతం తగ్గకుండా పబ్లిక్ పర్సెప్షన్ ఉండాలని స్పష్టం చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో 'పబ్లిక్ పర్సెప్షన్' కు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. సోమవారం ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ..'పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తుతున్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా.. ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలి. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలి. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై అధికారులు శివకాశీకి వెళ్లి అధ్యయనం చేసిరావాలన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలు, సిబ్బంది పనితీరు బాగుంది. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలి. వాట్సప్ మనమిత్ర సేవలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి, నూటికి నూరు శాతం వాట్సప్ సేవల వినియోగం జరగాలి. అన్ని శాఖల పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని అన్నారు.

## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం



- అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం
- డిసిసి అధ్యక్షులు శిక్షణ శివిరం ముగింపులో సీఎం రేవంత్

వికారాబాద్, నేటిధాత్రి

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

## ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి



- ఒక్కొక్కరు మరో పదిమంది లీడర్లను తయారు చేయాలి
- మార్ష్ ఆర్ట్స్ రూపంలో క్లాస్ చెప్పిన రాహుల్ గాంధీ
- రాహుల్‌ను ప్రత్యేకంగా కలిసిన సీతక్క

వికారాబాద్, నేటిధాత్రి:

ఇగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న

04 లో

## బాన్సువాడ ఘటన దురదృష్టకరం



- హిందువులంతా ఐక్యంగా పోరాడాలి
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

కామారెడ్డి, నేటిధాత్రి:

హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా

04 లో

## అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు



- ఎక్స్‌వేటర్లతో ఇసు క తవ్వకాలే నిదర్శనం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:

మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధనలకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్స్‌వేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు. బ్యారేజీ నమీపంలో ఇనుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన

04 లో

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



## తెలంగాణ వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

మధ్యప్రాచ్యంలో(పశ్చిమాసియా) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం(పశ్చిమాసియా) ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది.

తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు 24ఇ7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది.

ఆ ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఏవైనా ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. మధ్యప్రాచ్యం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

### 24/7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు ఇవే...

వందన బరువా (పీఎస్ టు రెసిడెంట్ కమిషనర్ లైజన్ హెడ్): 091 9871999044

సీహెచ్. చక్రవర్తి (పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్): 091 9958322143

జావేద్ హుస్సేన్ (లైజన్ ఆఫీసర్): 9910014749

రక్షిత్ నాయక్ (లైజన్ ఆఫీసర్): 091 9643723157

## దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

### క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత

నేటిధాత్రి డెస్క్:

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ - 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు.

### సురక్షితంగానే ఉన్నా..

దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.



## తెలంగాణలో బుల్డోజర్ పాలన

- పేదల ఇళ్లు కూలుస్తున్న విషయం రాహుల్‌కు తెలియదా
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

04 లో

హైదరాబాద్, నేటిధాత్రి:

యూపీలో మాదిరిగానే తెలంగాణాలో కూడా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో



04 లో

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై వాదనలు

### విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, నేటిధాత్రి:

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం

# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

- బయటపడుతున్న మోదీ దుర్మార్గ చర్యలు
- ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
- మోదీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్
- శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్

వికారాబాద్, నేటిధాత్రి:
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పనిచేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. అంతకుముందు ఉదయం ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. వికారాబాద్ ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో పీసీసీ రాజకీయ



వ్యవహారాల కమిటీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరు అయ్యారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుత రాజకీయ అంశాలు, పార్టీ బలోపేతం తదితర కీలక విషయాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులను ఖరారు చేసే అవకాశం ఉంది. రాజ్యసభ రేసులో అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, వీహెచ్, దొమ్మటి సాంబయ్య, బెల్లయ్య నాయక్, హజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. వికారాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మంత్రి వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికారు. హెలిప్యాడ్ దగ్గర బొకేతో స్వాగతం పలికిన మంత్రి వివేక్ రాహుల్ గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, సునీతారావులు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. సమావేశంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై రాహుల్ గాంధీ చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో పాటు కేసి వేణుగోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

# ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి



వికారాబాద్, నేటిధాత్రి:
ఇగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న వారిని గుర్తించాలని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐసీసీ అగ్రనేత వివరించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. నాయకులు తమ అహంకారాన్ని పక్కన పెట్టి పని చేయాలని రాహుల్ సూచించారు. పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని.. ఇరాన్ వెనక చైనా, రష్యా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ పూర్తిగా సరెండర్ అయ్యారని.. ట్రంప్‌కు వ్యతిరేకంగా మోదీ పని చేయలేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు ముగియడంతో వికారాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శంషాబాద్ వెళ్ళారు. అక్కడి నుంచి ఏఐసీసీ అగ్రనేత ఢిల్లీకి బయలుదేరి వెళతారు. ఇదిలావుంటే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోని హరిత రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డీసీసీ అధ్యక్షుల 10 రోజుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆయనతో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిసింది.

# తెలంగాణలో బుల్డోజర్ పాలన

- పేదల ఇళ్లు కూలుస్తున్న విషయం రాహుల్‌కు తెలియదా
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర




హైదరాబాద్, నేటిధాత్రి:
యూపీలో మాదిరిగానే తెలంగాణాలో కూడా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో బుల్డోజర్ రాజ్యం నడుస్తుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పేద ప్రజల ఇళ్లను నేలమట్టం చేస్తున్న విషయం రాహుల్ గాంధీకి తెలియదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అరాచకాలపై మౌనంగా ఎందుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు .గత రెండున్నర ఏళ్లలో రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్నారు.. వెళ్తున్నారు.రాష్ట్ర అభివృద్ధి మాత్రం ముందుకు పోవటం లేదని ఆరోపించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో అధికారులు పేదల ఇండ్లను కూల్చివేయడం తో ప్రస్తుతం గాజాలా మారిందని పేర్కొన్నారు.యుద్ధం జరిగితే ఎలా ఉంటుందో ఇప్పుడు వెలుగుమట్ల పరిస్థితి అలానే ఉందని అన్నారు. రాహుల్ గాంధీ ఖమ్మం వెళ్లి రోడ్డున పడ్డ ప్రజల దీనస్థితిని తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల కోసం పార్లమెంట్‌లో రాహుల్ కొట్లాడాలని కోరారు. పేద ప్రజల ఇళ్లు కూల్చిన చోటే కట్టించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య




మంచిర్యాల,నేటిధాత్రి:
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని,ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్,బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమహోపేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు.భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి,చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు,కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు.మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్‌హోహొనిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.డీ మార్కెషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని,అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు.ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్ ను మరదపూర్వకంగా కలిసిన దేవునూరి శ్రీనివాస్



వీణవంక,నేటిధాత్రి:
వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దేవునూరి శ్రీనివాస్ కరీంనగర్ జిల్లాకు నూతన బాధితులు స్వీకరించిన చిత్రా మిశ్రా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.


# పని చేయించు కున్నారు.. పైసలు ఇవ్వలే

## జిల్లా అంతటా ఇదే పరిస్థితి.



వీణవంక, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర?వే చేపట?టగా పని చేసిన వారికి అట్టి డబ్బులు రాలేదని బొంతుపల్లి సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్ ప్రజా వానిలో పిర్యాదు చేసారు. పిర్యాదు తరువాత బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి వివరాలు తెలిపారు 2024 చివర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుల, సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య తదితర అంశాలతో కూడిన సమగ్ర సర్వే చేయడం అందరికి విధితమే అన్నారు. అట్టి సర్వే లో భాగంగా వీణవంక మండలంలో మండల స్థాయి అధికారులను సూపర్ వైజర్సుగా, పంచాయతీ కార్యదర్శులు, వీఓ, అంగన్వాడీ అండ్ ఉపాధ్యాయులను, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులను ఎ న్యుమ రేటర్లుగా, ప్రభుత్వ,ప్రవేట్ వారిని డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా మొత్తం 280మందికి పైగా ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పని చేసారని జితేందర్ రెడ్డి అన్నారు. సూపర్ వైజర్లకు,ఎన్యూమరే టార్లకు 12500,12000 చొప్పున, డాటా ఎంట్రీ వారికి ఒక ఫామ్ కి ప్రభుత్వం వారికీ 15,ప్రవేట్ వారికి 30 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. పైన తెలిపిన లెక్కన వీణవంక మండలంలో పనిచేసిన వారికి 20 లక్షల రూపాయలు రావా లిసి ఉందని, ఒక్క డాటా ఎంట్రీ చేసిన 135 మందికి 493200/- రూపాయలు రావాలి అని ఇందులో ప్రవేట్ వారే చాలా మంది ఉన్నారని చదువు జితేందర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వఉద్యోగులు వారి,వారి విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పని చేసారని గుర్తు చేసారు. ఇట్టి రూపాయలు కేవలం వీణవంక మండలంకే కాదని జిల్లా అంతటా ఎవరికీ సమాచారం ఉందని వారన్నారు. సర్వే చేసిన వారికీ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నుండి రాలేదా లేక జిల్లా స్థాయి లో ఆగిపోయావా అనే విషయం పరిశీలన చేసి, జిల్లాలో సర్వేలో పనిచేసిన వారందరికీ వెంటనే డబ్బులు అందేలా చూడాలని బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు

# కొడిమ్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా చౌక్కాల మహిపాల్ కార్యవర్గం ఎన్నిక



కొడిమ్యాల, నేటిధాత్రి:
జగిత్యాల జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీ యూ డబ్ల్యూ జె - హెచ్143 జగిత్యాల జిల్లా జనరల్ సెక్రటరీ అల్లగట్ట గంగాధర్ ఆధ్వర్యంలో.. ఆదివారం రోజున కొడిమ్యాల మండల కార్యవర్గం ఎన్నికొన్నారు.గౌరవ అధ్యక్షులు పైడిపెల్లి సతీష్ రావ్,అధ్యక్షులు చౌక్కాల మహిపాల్, ఉపాధ్యక్షులుగా కొండూరి సురేష్ , చెన్న దేవేందర్,ప్రధాన కార్యదర్శి గా దీకొండ చంద్ర శేఖర్ , కోశాధికారి గా బోగా సూర్య తేజ, కార్యవర్గ సభ్యులు గంగాధర్, రవీందర్, శేఖర్, గణేష్, రమేష్, రఫి, శ్రీనివాస్, యూనియన్ సభ్యులు ఎన్నికయినా సభ్యులను అభినందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లగట్ట గంగాధర్ మాట్లాడుతూ. రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, టెంజు అధ్యక్షులు అంజుగౌడ్ ఆదేశాల మేరకు యూనియన్ కార్యవర్గన్ని ఎన్నుకోవడం జరిగిందని, యూనియన్ బలోపేతనికి అందరం కలసి కట్టుగా సహకరిస్తామని అల్లగట్ట గంగాధర్ తెలిపారు.

# అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు



- ఎక్స్‌వేటర్లతో ఇసు క తవ్వకాలే నిదర్శనం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:
మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధనలకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్స్‌వేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్ పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజి పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని రేవంత్ సర్కార్ ప్రమాదంలోకి నెడుతుందని తెలిపారు. ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసే కుట్రే అని ఆరోపించారు. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ వనరులను కాంగ్రెస్ పార్టీ ఎలా కొల్లగొడుతుందో చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇది అని చెప్పారు. కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. అందినకాడికి దోచుకో.. దొరికినకాడికి అమ్ముకో.. ఇవే తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలన సూత్రాలు అని వ్యాఖ్యానించారు. తెలంగాణను నిలువు దోపిడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా.. ప్రజలు మీ భరతం పట్టే రోజు అతి దగ్గరలోనే ఉంది.. ఖబడ్దార్ అని హెచ్చరించారు.

# సూర్యాపేట జిల్లా మైనింగ్‌లో అక్రమాలు



- ఇ-వేలంలో భారీగా అక్రమాలు
- వెంటనే మైనింగ్ ప్రక్రియ ఆపాలి
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సూర్యాపేట జిల్లాలో మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయని , స్వతంత్ర విచారణ చేసి టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 1,100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌పై స్పష్టత లేకుండానే వేలం నిర్వహించారని ఆరోపించారు.
కీలక సాంకేతిక వివరాల్లో లోపం , లాటిట్యూడ్, లాంగిట్యూడ్, డీజీపీఎస్ సర్వే వివరాలు వెల్లడించలేదని విమర్శించారు.జియోలాజికల్ నివేదికలు సైతం లేవని ఆరోపించారు. మినరల్ ఆక్షన్ రూల్స్-2015 ఉల్లంఘన జరిగిందని హైకోర్టు సూచనలు పట్టించుకోలేదన్నారు. పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్ల ప్రకటన,కంపెనీల ఎంపికపై అనుమానాలున్నాయని పేర్కొన్నారు.
మైనింగ్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కేసులు ఎదుర్కొంటున్న డెక్కన్ సిమెంట్స్, ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్‌కు బ్లాక్‌ల కేటాయింపుపై సందేహాలున్నాయని తెలిపారు.టెండర్ రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అన్ని అనుమతుల తర్వాతే పారదర్శకంగా కొత్త వేలం నిర్వహించాలని సూచించారు. గనుల శాఖ చేపట్టిన ఈ వేలం ప్రక్రియ పారదర్శకతకు విరుద్ధంగా సాగిందని ఆయన విమర్శించారు.
టెండర్ నోటీసు జారీకి ముందే మినరల్ బ్లాక్‌లను ఖచ్చితంగా గుర్తించి పూర్తి వివరాలు వెల్లడించడం తప్పనిసరి అయినప్పటికీ, ఈ నిబంధనలు పాటించలేదని విమర్శించారు. ఈ అక్రమ టెండర్లపై మరింత ఆందోళన కలిగించే అంశాలను కూడా ఆయన లేఖలో ప్రస్తావించారు. న్యాయపరమైన విచారణలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ వేలాన్ని ముందుకు తీసుకెళ్లడం, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సూచనలను పట్టించుకోకపోవడం, చట్టపరమైన , పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్లను ప్రకటించడం వంటి అంశాలు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు.
మైన్స్ అండ్ జియోలజీ శాఖ లీగల్ ఆఫీసర్ ఈ బ్లాక్‌ల సమాచారాన్ని గోప్యంగా పేర్కొంటూ ఫిర్యాదుదారునికి ఇవ్వడానికి నిరాకరించడం పారదర్శకతపై అనుమానాలు పెంచుతోందని అన్నారు.ప్రస్తుత వేలం ప్రక్రియకు సంబంధించిన అన్ని చర్యలను తక్షణమే నిలిపివేయాలని, నోటిఫికేషన్ నెం. 2263906/DM&G MI/Lst/2023 కింద చేపట్టిన టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర , పారదర్శక విచారణను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, అవసరమైన శాస్త్రీయ సర్వేలు, జియోలాజికల్ డేటా వెల్లడి, అటవీ అనుమతులు పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధంగా కొత్త టెండర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరారు. ఈ లేఖ ప్రతులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపారు.

# బాన్సువాడ ఘటన దురదృష్టకరం




- హిందువులంతా ఐక్యంగా పోరాడాలి
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

కామారెడ్డి, నేటిధాత్రి:
హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ. 10 వేలకోట్లు ఇవ్వ గలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తే అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం. అరాచకాలు, కూల్చివేతలు వెంటనే మానండి, ఇలాంటివి పునరావృతం అయితే మా ప్రణాళిక మేము సిద్ధం చేసుకుంటాం. గత 9 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరి గుట్టల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కొనసాగు వేశంలో పాల్గొని డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలకు దిశా నిర్దేశర చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఇక్కడికి వచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కా ర్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాహుల్ను ఉద్దేశం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై వాదనలు

## విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు



హైదరాబాద్, నేటిధాత్రి:
జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రిపోర్ట్ ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కేసీఆర్, హరీశ్ రావు, ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఇవాళ ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తరపున నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.
పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేసీఆర్ తరుపున లాయర్లు వాదనలు వినిపించారు. సాక్షులు ఎవరైనా పిటిషనర్ కు వ్యతిరేకంగా స్టేట్మెంట్ ఇస్తే అప్పుడు నోటీస్ జారీ చేసి వారి వాదన వినాలని చట్టం చెబుతుందని కేసీఆర్ తరఫు న్యాయవాది వెల్లడించారు. నివేదికలో తీవ్ర ఆరోపణలు చేయడం , పిటిషనర్ పరువు, కీర్తికి నష్టం కలిగేలా చేయడం సరైంది కాదని హైకోర్టుకు తెలిపారు.
దే సమయంలో ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కూడా పలు అంశాలను ప్రస్తావించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరిగిందో తెలుసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. కేసీఆర్, హరీశ్ రావుకు విచారణ కమిషన్ తగిన అవకాశం ఇచ్చింది. తన విధులు నిర్వహించడంలో స్మిత సబర్వాల్ విఫలం అయ్యారని నివేదిక లో ఉంది' అని ప్రభుత్వం తరపు లాయర్లు హైకోర్టు ధర్మాసనంకు తెలియజేశారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నం 2.15 కి వాయిదా వేసింది.

# కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ స్టేట్ టాలెంట్ సెర్చ్ పోటీలు




**మంచిర్యాల, నేటిధాత్రి:** సెంట్ చవరా డే పురస్కరించుకొని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ స్టేట్ మంచిర్యాల వారు టాలెంట్ సెర్చ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్మెల్ స్కూల్ 6 పాఠశాలలో చదువుతున్న 1752 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు తెలిపారు. పోటీ పరీక్షలో మంచిర్యాల కార్మెల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మొదటి , రెండవ,మూడవ,నాల్గోవ, ఐదవ ర్యాంకులు సాధించి సర్టిఫికెట్స్,గోల్డ్ మెడల్స్ గెలుపొందారని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సరూప్య తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సారూప్య, సిస్టర్ సీమ,సిస్టర్ సోపి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యజమాన్యం పాల్గొన్నారు.

# మాదిగ అమర వీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

▶▶అబ్రహం మాదిగ, జిల్లా అధ్యక్షులు

▶▶మహాజన సోషలిస్టు పార్టీ - సంగారెడ్డి జిల్లా.



**జహీరాబాద్, నేటిధాత్రి:** మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఐబీలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం దండోరా ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. తరతరాలుగా అణిచివేయబడిన కులాలకు చైతన్యాన్ని అందించిన ఉద్యమం దండోరా ఉద్యమం అని కొనియాడారు. ముప్పయేండ్లుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వారి హక్కుల కొరకు వారి అస్తిత్వ పునాదులను నిర్మించుకునే చైతన్యాన్ని దండోరా ఉద్యమం అందించిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ తన లక్ష్య సాధన కోసం నిర్వహించిన పోరాటంలో ఎందరో అమరులు కావడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో భాగంగా గాంధీ భవన్ ఘటనలో వీరమరణం పొందిన అమరులు పొన్నాల సురేందర్ మాదిగ, మహేష్ మాదిగ, దేవేందర్ మాదిగ, ప్రభాకర్ మాదిగలు మరియు పోరాటంలో వీర మరణం పొందిన తెల్లబండ్ల రవి, ఉద్యమ ప్రస్థానంలో హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడిలో ప్రాణాలర్పించిన దర్శనలా భారతి మాదిగ గార్లు వర్గీకరణ సాధనలో జీవితమంతా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అంకితం చేసిన రాజెల్లయ్య మాదిగ తదితరులు చిరస్మరణీయులని అన్నారు. వారి త్యాగం మరువలేనిదని అన్నారు. స్వాతంత్ర్య మరియు తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమరుల తీరుగానే మాదిగ జాతి కొరకు సామాజిక మార్పు కోసం జరిగిన అనేక ఉద్యమాలలో పాలుపంచుకొని ప్రాణ త్యాగం చేసిన మాదిగ అమరవీరుల ఆశయాలు స్మరించుకుంటున్నామన్నారు. దేశ వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మార్చి 1న మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు, సామాజిక న్యాయం దిశగా ముందుకు సాగుతామన్నారు. సబ్బండ వర్గాలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక మార్పుకోసం ముందుకు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ సామాజిక మార్పుకోసం నిర్వీరామంగా పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజ్ మాదిగ, జహీరాబాద్ ఎమ్మార్పి ఎస్ అధ్యక్షులు టింకు మాదిగ, మొగుడంపల్లి మండల్ ఇంచార్జి నిర్మల్ మాదిగ మరియు ఎ.బాలు మాదిగ, మధు, ఆగస్టిన్, మనోజ్, దిలీప్, పవన్, మనోజ్, నాగరాజ్, ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కలపల్లి సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

## సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి-రమేష్ దంపతులు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి-రమేష్ దంపతులు అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామపంచాయతీ పాలకవర్గం వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు తీర్మానాలను చేశారు. వేసవి సమీపించడంతో మంచినీటి ఎద్దడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ లైట్లు, గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, చెత్త, చెదారాన్ని నిరంతరం డంపింగ్ యార్డ్ కు తరలించడం, సైడ్ డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల నిర్మాణంతో పాటు, ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు జీవనోపాధి కల్పించడం లాంటి పనులను చేపట్టడం, గ్రామాన్ని సుందరీకరణ చేసి..మరో గంగాదేవి పల్లి గ్రామంగా ముల్కలపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభ దృష్టి సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీల రాజు కురుమ, వార్డు సభ్యులు, వివిధ శాఖల నుంచి వచ్చిన అధికారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దోషుల పై కఠిన చర్యలు తీసుకోవాలి పాప కుటుంబానికి న్యాయం చేయాలి

## నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మృతి చెందిన పాప మౌనిక కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం డిమాండ్

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన




**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో..ఫిబ్రవరి 18 న అగ్రకుల రెడ్లు... రజక (చాకలి )కులస్తులపై మరియు మాదిగ మహిళపై దాడి చేయడం జరిగిందని అదే క్రమంలో రెండు నెలల పసిపాప (మౌనిక)ని కాలితో తన్ని చంపడం జరిగిన ఈ ఘోరమైన సంఘటనని నిరసిస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పోల్ నిర్వహించడం జరిగిందన్నారు . సంఘటన దోషులపై మర్డర్ కేసు నమోదు చేసి అందరిని వెంటనే అరెస్టు చేయాలని, కోరారు చనిపోయిన 2 నెలల మౌనిక కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర డిజిపి గారు స్పందించి దాడి చేసిన అగ్రకుల రెడ్లశీదరిపై, గ్రామ సర్పంచ్ పై బలమైన సెక్షన్స్ అన్ని పెట్టి కేసును బలంగా ఉండేలా చూడాలని వారికి సరైనటువంటి శిక్ష వేయాలనీ కోరారు. ముఖ్యంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోని పాప మౌనిక కుటుంబానికి సరియైన న్యాయం చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాలు కులాలు కలిసి దశల వారిగా బాధితులకు పాపకు న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వమే చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ మొగుళ్ల పెల్లి-చూా మండల ఉపాధ్యక్షులు బొచ్చు నరసయ్య ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రేణి కుంట్ల సంపత్ మాదిగ నాయకులు ఎల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ ప్రభాకర్ జీడి సంప త్ మాదిగ తరులు పాల్గొన్నారు

# 2 వార్డ్ కౌన్సిలర్ కు ఘన స్వాగతం పలికిన జర్నలిస్ట్ జానారెడ్డి



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గంలోని మహేంద్ర కాలనీ రెండవ నంబర్ వార్డు నుండి ఘన విజయం సాధించిన కౌన్సిలర్ సానియా ఖదీర్ తన వార్డును సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

ప్రజలు నాపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా పనిచేస్తానని, గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా



పూర్తి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా కాలనీలో రహదారుల మరమ్మతులు, డ్రైనేజ్ సమస్యలు, తాగునీటి సరఫరా లోపాలు, వీధి లైట్ దీపాల ఏర్పాటు వంటి అత్యవసర పనులను ప్రాధాన్యంగా చేపడతామని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వార్డులో శుభ్రత, భద్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో మహేంద్ర కాలనీని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సానియా ఖదీర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేస్తానని, వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు.

# సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా హోళీ వేడుకలు జరుపుకోండి

## జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



**మహబూబాబాద్, నేటిధాత్రి:** హోళీ పండుగను ఆనందోత్సాహాలతో పాటు బాధ్యతతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. పండుగ వేళ సహజసిద్ధమైన, పర్యావరణ హిత రంగులను మాత్రమే వినియోగించాలని, రసాయనాలతో కూడిన హానికర రంగులను పూర్తిగా నివారించాలని సూచించారు. ఇతరుల అభిమతానికి విరుద్ధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని స్పష్టం చేశారు. ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారులు మరియు ప్రజా ప్రదేశాలలో ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదని తెలిపారు. హోళీ పండుగ చందా పేరుతో రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు...** పండుగ రోజు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచిస్తూ, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

**నీటి ప్రాంతాల వద్ద జాగ్రత్తలు...** ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లరాదని, తల్లిదండ్రులు చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా ప్రజలందరూ శాంతి, సౌహార్ద్ర వాతావరణంలో, పరస్పర గౌరవంతో హోళీ పండుగను సురక్షితంగా జరుపుకొని పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ కోరారు.

# శభాష్ మహేష్....



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా(జహీరాబాద్ నియోజకవర్గ ము) జహీరాబాద్ పట్టణం .జహీరాబాద్ టౌన్ లో 25 వ వార్డు టిఆర్ఎస్ బి ఫామ్ గెలిచిన అభ్యర్థి జాకీర్ ని అదే 25 వ వార్డు నుండి బిజెపి నుండి పోటీ చేసిన అభ్యర్థి ఏ. మహేష్ ముదిరాజ్ మరియు వారి బృందం జాకీర్ ని శాలువా పూలమాలతో సన్మానించారు. 25 వ వార్డు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని చెప్పడం జరిగింది. ప్రస్తుతం మహేష్ ముదిరాజ్, భాగారెడ్డి నగర్ కాలనీ లో నివాసం ఉంటున్నారు.మా కాలనీ లో కూడా మురికి కాలువలు మరియు రోడ్లు ఏర్పాటు చెయ్యండి అని కోరడం జరిగింది. ఎన్నికలప్పుడే రాజకీయ పార్టీలుగా విడిపోయి ,ఎవ్వరైనా గెలుపొందిన తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడం మంచి పరిణామం అన్నారు. ఎది ఏమైనా అందరు కలిసి మన ప్రాంతం అభివృద్ధి లో పాటు పడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు యువకులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకానికి నర్సరీ ఏర్పాటు

## పాలకాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంకుషాపురం గ్రామంలో మొక్కల పెంపకానికై నర్సరీ పనులను ప్రారంభించారు. కాగా సోమవారం అట్టి నర్సరీ పనులను గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు పాలకాయ కొట్టి నర్సరీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు మాట్లాడారు. నర్సరీలో మొక్కలను పెంచి గ్రామంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడమే కాకుండా, రోడ్ల కిరువైపులా మొక్కలను నాటించి..గ్రామంలో పచ్చదనం ఉట్టిపడేలా చెట్లను పెంచి, గ్రామాన్ని సుందరీకరణ చేస్తానన్నారు. నర్సరీలో పండ్ల మొక్కలతో పాటు ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల మొక్కలను పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నగర సంకీర్తన......



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన 196 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. జహీరాబాద్ పట్టణంలోని సాయిరాం కాలనీలో శ్రీ కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర జరిపిన అనంతరం ఆ కాలనీలో లోని కమ్యూనిటీ సెంటర్ లో ముందస్తు హోళీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ఒకరిపై ఒకరు వివిధ రకాల పుష్పాలను వెదజల్లుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలో రాధారాణి హోళీ పాటలను పాడుతూ నృత్యాలు చేశారు. ముందస్తు హోళీ వేడుకల సందర్భంగా భక్తులు రంగులు వేసుకుంటూ ఆనందంగా గీతాలు పాడుతూ తన్మయత్వంలో మునిగిపోయారు. అనంతరం సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ విభిషణ్ ప్రభుజీ గౌర్ పౌర్ణమి సందర్భంగా శ్రీ చైతన్య మహాప్రభు జయంతి ఉత్సవాన్ని సైతం భక్తుల మధ్య నిర్వహించారు. చైతన్య ప్రభు ప్రతిమను పంచామృతాల ద్వారా అభిషేకించి పూజించారు. ఈ సందర్భంగా చైతన్య మహాప్రభు జీవిత చిత్రాన్ని వివరించారు. కలియుగంలోశ్రీ కృష్ణుడే చైతన్య మహా ప్రభు రూపంలో అవతరించినట్లు పేర్కొన్నారు. వేపచెట్టు కింద శచి దేవికి చైతన్య ప్రభు పసిడి వర్ణంతో జన్మించినట్లు తెలిపారు. ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున చైతన్య ప్రభు అవతరించిన నేపథ్యంలోనే గౌర్ పౌర్ణమి ఉత్సవం జరుగుతుందని వెల్లడించారు. అంతకు ముందు కృష్ణ కీర్తనలతో కాలనీలో అసాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా చిన్నారులు చేసిన భక్తి కేరింతలు కన్నుల విందు చేసింది.

## హుగ్గెల్లి లోనూ ఘనంగా పల్లె సంకీర్తన



జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామస్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి కృష్ణ భక్తి గీతాలను ఆలపిస్తు శోభయాత్ర జరిపారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో గౌర్ పౌర్ణమిని పురస్కరించుకొని చైతన్య మహాప్రభు జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. విభిషణ్ ప్రభు, చక్రధర్ ప్రభు లు చైతన్య ప్రభు ను అభిషేకించి కీర్తించారు.

# బీజేపీ నేత జడ సతీష్ గుండెపోటుతో మృతి




**వర్ధన్నపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కీలక నాయకులు జడ సతీష్ హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. చిన్న వయసులోనే పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే సతీష్ మరణం స్థానికులను, బీజేపీ శ్రేణులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మృతి పట్ల పార్టీ శ్రేణులు తీవ్ర విచారం వ్యక్తం చేశాయి.

# చీవీమీ కు ఎంపికైన ఉప్పల్ బాలుర పాఠశాల విద్యార్థిని రుహి ముస్కాన్...



అభినందించిన పాఠశాల అధ్యాపక బృందం....

**కమలాపూర్, నేటిధాత్రి:**(హన్మకొండ)కమలాపూర్ మండలంలోని ఉప్పల్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని రుహి ముస్కాన్ గత డిసెంబర్ లో జరిగిన చీవీమీ లో ఉత్తీర్ణత సాధించి, నాలుగు సంవత్సరాల స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీ నిర్మల తెలిపారు. విద్యార్థిని నాలుగు సంవత్సరాలపాటు విద్యాభ్యాసం కోసం ప్రతి సంవత్సరం రూ.12,500 ల చొప్పున పారితోషికం పొందనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినినీ ప్రధానోపాధ్యాయురాలుతో పాటు అధ్యాపక బృందం అభినందించారు.... ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ కఠినమైన జాతీయస్థాయి ప్రతిభా పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి స్కాలర్షిప్ సాధించిన విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత స్థాయి లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజేందర్, రఘుపతి, సదాశివరెడ్డి మాధవి ప్రకాష్ బాబు, ఉమారాని, మహేందర్, కళావతి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు ములుగు జిల్లా కేంద్రంలో ఏఎస్ఐ గా పనిచేస్తున్న బండారి శంకరయ్య, తిరుపతమ్మ దంపతులు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మొదట స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాలు అందజేసిన శంకరయ్య తిరుపతమ్మ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న వివోఏ రమను తొలగించాలని గ్రీవెన్స్ లో పిర్యాదు.

**అక్రమంగా మా దగ్గర వసూలు చేసిన డబ్బులు ఇప్పించాలి....బదిలీ చేసిననిజాయితీ సీసీని మా మండలానికే పంపించాలి.**



**చిట్యాల,నేటిదాత్రి:** చిట్యాల మండలంలోని చిట్యాల గ్రామంలో గాంధీ వివో లోని మహిళ సంఘాల మహిళల పై వేధింపులకు గురిచేస్తున్న వివో ఏ రమా పై జిల్లా కలెక్టర్ సార్ కి మరియు డి ఆర్ డి డి వో సార్ కి మహిళలు సోమవారం రోజున గ్రీవెన్స్ లో పిర్యాదు చేయడం జరిగింది గాంధీ వివో లోని వివో ఏ కట్కూరి రమా మహిళ సంఘాలకు బ్యాంకు లోనూ ఇప్పించకుండా సంవత్సరకాలంగా వివో ఏ ఇంటి చుట్టూ తిప్పుకుంటూ లోన్ ఇప్పిస్తే ఒక లక్షకు 1,000/- చొప్పున సంఘానికి 15000/బి రాపాయలు ముందు అమె చేతిలో పెడితేనే లోన్ ఇప్పిస్తూ పేద మహిళల మీద డబ్బులు వసూళ్ళు చేస్తూ, ఇదేమిటని అడిగిన మహిళలను వివో ఏ మరియు ఆమె భర్త భూతులు తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,పేద ఎస్సి మహిళలమైన మాకు ప్రభుత్వ పథకాలు ఏవీ మా దరికి చేరకుండా వివో ఏ రమా మరియు వివో అధ్యక్షురాలు ఇద్దరు కుమ్మక్కై మాకు రావాల్సిన లోన్ లు వారిద్దరే తీసుకుంటూ అప్పులు కట్టకుండా మా వివో నీ నష్ట పరుస్తున్నారు, వారి తప్పుడు పనులను నిలదీస్తే మమ్మల్నిఆమె భర్త నానా భూతులు తిడుతున్నారు, లోన్ కోసం వివో ఏ దగ్గరికి వెళ్తే నా ఇంట్ల మీరేమైనా ముల్లెలు దాచిల్ల అంటూ రోడ్డు మీద మా బుక్కులు, మా ఫోటోలు చింపి మమ్మల్ని అవమాన పరిచిందని మహిళలు కలెక్టర్ సార్ దగ్గర విలపించారు, ఇటువంటి ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్న వివో ఏ రమా నీ నిలదీసి మా సంఘాల మహిళలకు అవగాహన కల్పిస్తున్నందుకే కొత్తగా వచ్చిన సిసి రమణదేవి మేడం పై పనికి మాలిన ఆరోపణలు చేసి సిసి మేడం నీ మా మండలం నుండి ట్రాన్స్ఫర్ చేపించారు కానీ మా సిసి మేడం వచ్చిన 4 నెలల్లో మేము చాలా విషయాలు తెలుసుకున్నాము సిసి రమణాదేవి మేడం ఉంటేనే మా పేద మహిళలకు న్యాయం జరుగుతుందని కావున సిసి మేడం నీ తిరిగి మాకు పంపించాలని వేడుకున్నారు అంతేకాకుండా ఇటు వంటి అక్రమాలకు పాల్పడుతున్న, వివోఏ పై జిల్లా అధికారులు చర్యలు తీసుకొని వివోఏ రమా మా సంఘాల దగ్గర వసూళ్లు చేసిన మొత్తం డబ్బులు మావిమాకు ఇప్పించి, వివో ఏ రమా నీ తొలగించి మాకు కొత్త వివో ఏ నీ నియమించాలని మహిళా సంఘాలు వేడుకున్నాయి, జిల్లా కలెక్టర్ ను పిడి గారిని కలిసిన వారిలో గాంధీ వివో మహిళా సంఘాల సభ్యులు వేల్పుల లక్ష్మి వార్డ్ మెంబర్ బండ కవిత గుర్రపు కవిత,గుర్రపు సమ్మక్క, గురుకుంట్ల స్రవంతి, మైదం సరోజన, సరిగమ్ములఅంజలి,గుర్రపు వనిత, సిలివేరు సమ్మక్క, గుర్రపు పోషమ్మ, మైదం సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే వలన ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోండి

**తహసిల్దార్ జాలీ సునీతారెడ్డికి ఇచ్చిన మెమోరండంలో సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు**



**మొగుళ్ళపల్లి,నేటిదాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మీదుగా వెళుతున్న నేషనల్ హైవే వలన గ్రామానికి గానీ, రైతులకు గానీ ఎలాంటి పంట నష్టం జరగకుండా తగిన చర్యలను తీసుకునేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు తహసిల్దార్ జాలీ సునీతారెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి మెమోరండం సమర్పించారు. మొగుళ్ళపల్లి గ్రామ సమీపంలో చలివాగు ఉన్నందున నేషనల్ హైవేతో వర్షాకాలంలో చలివాగు ఉధృతంగా ప్రవహించడం వలన ఆ నీటి ప్రవాహంతో రైతుల పంట పొలాలు మునిగిపోవడమే కాకుండా..గ్రామం కూడా ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరికి ఏ నష్టం కలగకుండా ఉండాలంటే మోరీ పైపులతో కాకుండా..పిల్లర్ల సహాయంతో నీటి ప్రవాహం పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

**పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలి...జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు, నేటిధాత్రి:** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 14, ఇందిరమ్మ ఇండ్లు 14, పెన్షన్ 14, ఉద్యోగల కల్పన 04, ఇతర శాఖలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఎంపి డి ఓ లు, ఎంపి ఓ లు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇళ్లను వెంటనే మిగతా పనులు పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని పనులు పూర్తయిన ఇండ్లను వారానికి 10 చొప్పున గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిక్ నగర్ సంతను వారానికి ఒకే రోజుకు పరిమితం చేయాలి ట్రాఫిక్ రద్దీతో స్థానికుల నరకయాతన: ఆంజనేయులు సాగర్



**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ కాలనీలో నిర్వహిస్తున్న శుక్ర, ఆదివారాల సంతల వల్ల ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజ ని కలిసి




వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ.. ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉన్న సిద్దిక్ నగర్ ప్రాంతంలో నిత్యం భారీ వాహనాల రాకపోకలు ఉంటాయని తెలిపారు. ఇటువంటి రద్దీ ప్రాంతంలో వారానికి రెండు రోజులు శుక్రవారం, ఆదివారం సంత నిర్వహించడం వల్ల ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారుఅత్యవసర సేవలకు ఆటంకం: ట్రాఫిక్ జామ్ కారణంగా అంబులెన్స్, ఫైర్ సర్వీస్ వంటి అత్యవసర వాహనాలు కూడా సకాలంలో వెళ్లలేని పరిస్థితి నెలకొందని, ఇది ప్రజల ప్రాణ భద్రతకే ముప్పుగా మారిందని ఆయన వివరించారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ సంతను వారంలో ఒకే రోజు మాత్రమే నిర్వహించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, సంతోష్, రాము, శ్రీను, దిలీప్, గురు, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**మంచిర్యాల,నేటిధాత్రి:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని,ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్,బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమహాపేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు.భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి,చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు,కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు.మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్‌హొహొనిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.డీ మార్కేషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని,అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు.ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన తాళ్ళ రమేష్



**నడికూడ,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం హనుమకొండ జిల్లా నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన ఒగ్గు కథ కళాకారుడు కట్కూరి కుమార్ మాతృమూర్తి కట్కూరి లచ్చుమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కోయిల రవి డబ్బాలు మృదేహానికి నివాళులర్పించి,కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

# మొగుళ్ళపల్లి, రంగాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు శ్రీమంతాలు

**ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం....ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆయా గ్రామాల సర్పంచులు చాట్ల విజయ, రేసు మమత**




**మొగుళ్లపల్లి,నేటిదాత్రి:** గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు, పిల్లల కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అంగన్వాడీ కేంద్రాలు వారి ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న చర్యలు ఎంతో అమోఘనీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ, రంగాపురం గ్రామ సర్పంచ్ రేసు మమత లు అంగన్వాడీల సేవలను కొనియాడారు. సోమవారం మొగుళ్లపల్లి, రంగాపురం గ్రామంలోని అంగన్వాడీల సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఆయా గ్రామాల సర్పంచ్లు చాట్ల విజయ, మమతలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు, పిల్లలనుద్దేశించి మాట్లాడారు. అంగన్వాడీల




ద్వారా పంపిణీ చేసే ఆహార పదార్థాలను తీసుకోవాలని, పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని, స్థానికంగా దొరికే ఆకుకూరలు తినడం వలన ఆరోగ్యంగా ఉంటామని, పండ్లు తినడం ద్వారా అనేక రకాలైన పోషకాలు లభిస్తాయన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయాలని, పాలు, గుడ్లు తప్పనిసరిగా తినాలన్నారు. ఇలా చేయడం ద్వారా కడుపులోని బేబీ పూర్తిగా శారీరకంగా, మానసికంగా ఎదుగుదల బాగుంటుందని, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పూర్వ ప్రాథమిక విద్య గూర్చి చర్చించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకి తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా వారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ రజిత, రంగాపురం గ్రామ ఉపసర్పంచ్ అచ్చ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు తక్కళ్ళపల్లి అశ్విని, వెల్దండి వెన్నెల, శ్రీమత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆరోగ్య లక్ష్మి కమిటీని ఎన్నుకున్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**నూతన భవననిర్మాణానికి శంకుస్థాపన...మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....**



**చర్ల,నేటిధాత్రి:** చర్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నూతన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన చేశారు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ అంకిత్ ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు సుమారు 10 కోట్ల 70 లక్షల రూపాయల స్టేట్ గవర్నమెంట్ ఫండ్ టీజీఎంసీడీసీ నిధులతో ఈ అత్యాధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు శంకుస్థాపన అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులను సిబ్బందిని మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ వారికి ప్రభుత్వం తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ చర్ల మండలంలోని మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు వైద్యులు సిబ్బంది చేస్తున్న కృషి గర్వించదగ్గదని భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన చికిత్స అందించాలని మంత్రి ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని



తెలిపారు భవన నిర్మాణ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే లభిస్తాయని ఆయన అన్నారు ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక గిరిజనులకు మరియు ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుందని ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారుఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ రవి బాబు స్థానిక సర్పంచ్ పూజారి సామ్రాజ్యం అన్ని శాఖల జిల్లా అధికారులు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# డీడీఎస్ భూమేత.....

**మూతబడ్డ బాల్వాడీ పాఠశాలలు....74 ఎకరాలను అమ్మేసిన సొసైటీ.....మిగతా 41 ఎకరాల్లో కొనసాగని బాల్వాడీ**
**మహిళా సంఘాల నోట్లో మట్టికొట్టి.. పేదపిల్లల నోటికాడి ముద్దనూ బొక్కిన సంస్థ......**



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో బీద బడుగు బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచేందుకు ఏర్పడిన డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ(డీడీఎస్) భారీ ఎత్తున భూమేతకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంస్థ పెద్దలు ఇప్పటికే 74 ఎకరాలను అమ్మేసి సొమ్ముచేసుకు న్నట్లు సమాచారం. బాల్వాడీ పాఠశాలూ మూతపడ్డాయి. హిళా సంఘాల నోట్లో మట్టికొట్టి పేదపిల్లల నోటికాడి ముద్దనూ మెక్కారు. అంతేకాదు. అనేక సంస్థల ఇచ్చిన కోట్ల నిధులూ గోల్మాల్ జరిగినట్లు తెలు స్తుంది. 43 ఏళ్లుగా ప్రతి ఏటా ఈజెడ్ ఇస్తున్న రూ.3కోట్లు, ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థలు అందజేస్తున్న నిధులు, మానవ అభివృద్ధి సంస్థ నుంచి కూడా పెద్ద మొత్తం తీసుకుం టున్న నిధుల్లో కూడా అవకతవకలకు పాల్పడినట్లు మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదిం చిన డీడీఎస్లో రాజ్యమేలుతున్న అవినీతి, అక్రమాల బాగోతం పై 'నేటి ధాత్రి' ప్రత్యేక కథనం.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో బీద బడుగు బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచేందుకు ఓ స్వచ్ఛంద సంస్థ వెలువడింది. ఆ సంస్థ పేరు డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ (డీడీఎస్), ఈ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను సంఘా లుగా ఏర్పాటు చేసి వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు కృషి చేసింది. ఈ సంస్థ ప్రతి గ్రామంలో పనులకు. వెళ్లిన మహిళలు, చిన్న పిల్లలను తీసుకొని అడవి ప్రాంతాలకు మహిళలు వెళ్లడం వల్ల అక్కడ పిల్లలకు అపాయం జరగవచ్చనే ఉద్దేశంతో ఈ సంస్థ గ్రామాల్లో బాల్వాడీలను ఏర్పాటు చేసింది. ఈ బాల్వాడీల మనుగడకు భూములను స్వదేశీ, విదేశీ స్వచ్ఛంద సంస్థల సహకారంతో కొనేసింది. ఈ బాల్వాడీల్లో పనికి వెళ్లే వారి పిల్లలకు ఆహారం కోసం ప్రతి ఇంటిలో రోజూ చేసుకునే ఆహార పదార్థాల్లో పిడికెడు ధాన్యాన్ని ఒక కుండలో వేస్తారు. వారం రోజుల తర్వాత ఆ ధాన్యాన్ని మహిళలందరూ తీసుకొచ్చి పోగే స్తారు. అందులో నుంచి రోజూ కొద్దిగా తీసి, బాల్వాడీలో ఉండే పిల్లలకు ఆహారంగా ఇస్తారు. ఇలా డీడీఎస్ గ్రామీణ ప్రాంతాల్లో తమ సంఘాలు ఏర్పాటు చేసి, వారందరికీ బాల్వాడీల నిర్వహ ణను అప్పగించింది. ఈ సంఘాలు నడుపుతున్న బాల్వాడీల

**115 ఎకరాలు కొనుగోలు...**విదేశీ సంస్థల ఆర్థిక సహాయంతో డీడీఎస్ సంస్థ జహీ రాబాద్ నియోజకవర్గంలోని 22 గ్రామాలలో 115 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. అంతేగాకుండా ఈ భూముల కొనుగోలు కోసం గ్రామాల్లో ఉన్న సంఘాలు 20 శాతం నిధులు వెచ్చించారు. ఈ భూమిలో పండిం చిన పంటల ద్వారా గ్రామాలలోని సంఘాల్లో పనిచేసే పిల్లలే కాకుండా గ్రామీణంలోని బీద పిల్లల అందరికీ బాల్వాడీలలో తగిన పౌష్టికాహారాన్ని అందించేందుకు కృషి చేసింది. డీడీఎస్ సంస్థ బాల్వాడీల కోసం కొను గోలు చేసిన భూమిలో దున్నుటకు, పంట పండించుటకు, కలుపుతీయటకు ఎటువం టి నిధులు ఖర్చు చేయలేదు. అయితే సంఘంలో పనిచేస్తున్న మహిళలు ఉచితంగానే పంటను పండించి, నూర్పిడి చేసి బాల్వాడీలకు అందించే వారు. డీడీఎస్ సంస్థ రోజురోజుకూ అభివృద్ధి జరుగుతూ ప్రతి పల్లెలో తన సత్తాను చాటింది.......**నిర్వహణ చూసి విదేశీసంస్థలు ఆర్థిక సహాయాన్ని అందించాయి......74 ఎకరాల భూమిని అమ్ముకున్న పెద్దలు?**


భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో బీద పిల్లల కోసం డీడీఎస్ సంస్థ కొనుగోలు చేసిన 115 ఎకరాల నుంచి 74 ఎకరాల భూమిని సొసైటీ పెద్దలు అమ్మి సొమ్ము చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆ భూమి కొనుగోలు కోసం సంఘం ద్వారా 20 శాతం నిధులిచ్చినప్పటికీ ఆ సంఘానికి ఈ భూమికి సంబంధం లేకుండా పోయింది. మిగతా 41 ఎకరాల భూమి ఉన్నప్పటికీ ఆ భూమిలో ఆయా గ్రామాలకు సంబంధిం చిన బాల్వాడీలు కొనసాగడం లేదు. అయితే ఇప్పటికీ బాల్వాడీల నిర్వాహణ కోసం బ్రిటన్ కు చెందిన ఈజెడ్ల అనే సంస్థ ప్రతి సంవత్సరం రూ.3కోట్లను ఇస్తుంది. ఈ సంస్థ 1983 నుంచి ఇప్ప టివరకు ప్రతేటా రూ.3కోట్లు ఇస్తోంది. విదేశాల సంస్థల నుంచి డీడీఎస్ సంస్థకు పెద్ద మొత్తంలో దాతలు ఉన్నట్లు సంస్థలో పని చేసిన కొందరు తెలియజేస్తున్నారు. ఇటీవల జరిగిన డీడీఎస్ పాత పంటల జాతరను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సందర్శించారు. ఈ సమయంలో కొందరు డీడీఎస్ సంఘ మహిళలు ఆయనను కలిసి తమ బాల్వాడీ భూములను తమ పిల్లలకు చెందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది.


# దళిత భూమి అగ్రవర్ణాల కబ్జా....

**తమ భూమిని అగ్రవర్ణాలు కబ్జా చేశారని బాధితుల ఆవేదన...కబ్జాను అడ్డుకున్న గ్రామ సర్పంచ్ తనయుడు ప్రసాద్ రెడ్డి...**
**దళితుల భూమిని ఎలా కబ్జా చేస్తారని వాగ్వాదం...బోరున విలపిస్తున్న దళిత బాధిత మహిళలు....గత 40,సంవత్సరాలనుండి తాము కబ్జాలోనే ఉన్నామన్న బాధితులు...**

**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహీర్ మండలం సజ్జపూర్ గ్రామంలోని 27వ సర్వేనంబర్ లో 1ఎకరం అసైండ్ భూమిని అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం దళితులకు బ్రతకడానికి సజ్జపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ అయిన కొతిలి ఎల్లమ్మ పేరుపైన ప్రభుత్వం సంబంధిత పత్రాలు జారీ చేసింది. ఎల్లమ్మ చనిపోయిన తర్వాత ఆమె మూడవ కూతురైన అమృతమ్మ పేరుపైన అప్పటి తహసీల్దార్ సిబ్బంది రికార్డుల్లో పేరు నమోదు చేసినట్లు ఆధారాలు ఉన్నకూడా సజ్జపూర్ గ్రామానికి చెందిన కొత్తకాపు రమేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, దళితులమైన తమ భూమి పైన దౌర్జన్యం చేసి మా ఎకరం భూమి కబ్జా చేస్తుంటే గ్రామ సర్పంచ్ కు సమాచారం అందించడంతో సర్పంచ్ తనయుడు ప్రసాద్ రెడ్డి కబ్జా అవుతున్న







దళిత మహిళలమైన మా భూమి వద్దకు వెళ్లి కబ్జాకు గురవుతున్న సమయంలో జేసీబీని ఆపేయడం జరిగిందని లబ్ధిదారులు కొతిలి అమృతమ్మ, బాధితులు కోతిలి శివమ్మ, బుజ్జమ్మ, తెలిపారు. ఇదిలా ఉంటే శనివారం దళిత బాధిత మహిళలు తమకు ప్రభుత్వం ఇచ్చిన అసైండ్ భూమిని చట్టపరంగా స్వాధీనం చేసుకున్నారు. దళితులమైన మాకు న్యాయం చేయాలని సజ్జపూర్ గ్రామ సర్పంచ్ ను సర్పంచ్ తనయున్ని, గ్రామస్తులను వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన గ్రామ సర్పంచ్ కుమారుడు ప్రసాద్ రెడ్డి అండగా ఉన్నానని బాధితులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కబ్జా చేసిన వారు ఎంతటివరైన వదిలిపెట్టే ప్రసక్తే లేదని బాధితులకు ఇబ్బంది కలిగించే అగ్రకులస్తులు ఎవరైన పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠినంగా వ్యవహారిస్తామని అన్నారు.

# ఝురాసంగం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పట్లోళ్ల రవి కుమార్

**సర్పంచుల సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తా**



**జహీరాబాద్,నేటిధాత్రి:**తనపై నమ్మకం ఉంచి ఝూరసంగం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మండలంలోని సర్పంచులకు దేవరం పల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల రవి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నాడు ఝూరసంగం మండలం సర్పంచుల.ఫోరం అధ్యక్షుడి ఎంపిక కోసం సర్పంచులు సమావేశమై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ ఆధ్వర్యంలో మండల నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా దేవరపల్లి సర్పంచ్ పట్లోల రవి కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదే విదంగా ఉపాధ్యక్షురాలు గినియార్పల్లీ సర్పంచ్ కుమ్మరి రాజేశ్వరి ని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం సర్పంచులతో కలిసి ముందుకు వెళ్తామని, తమ మధ్య ఎలాంటి పట్టింపులు లేవని, సర్పంచుల సమస్యల పరిష్కరం కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, ఇంచార్జ్ డా చంద్రశేఖర్ ల సహకారంతో అభివృద్ధి పనులు చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో లో వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు యువ నాయకులు పాల్గొన్నారు.

# సెస్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

**సెస్ ఉద్యోగులు ఈరోజు విధుల బహిష్కరణ**




**సిరిసిల్లటౌన్,నేటిధాత్రి:** సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్స్, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో చేస్తున్న జాప్యానికి నిరసనగా 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే ఈశ్వర్ రావు, నలువాల స్వామి లు పేర్కొన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సెస్ ఎండికి ఐదుసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని వారు పేర్కొన్నారు. ప్రతి నెల ఇచ్చే ఎఫ్ టి ఏ గత ఎనిమిది మాసాల నుంచి ఆపివేశారని 2025 సెప్టెంబర్ నెలలో ఇవ్వాల్సిన యాన్యువల్ ఇంక్రిమెంట్ ఇవ్వలేదని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబ సభ్యులను రెగ్యులరైజ్ చేయలేదని సెస్ లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు లీవ్ ఎన్కాష్మెంట్ విధానం అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు ఏ హెచ్ లుగా పిలువబడే కార్మికులందరూ ఐటిఐ ఎలక్ట్రికల్ చేసిన వారేనని టెక్నికల్ గా చూస్తే వారందరూ టెక్నీషియన్సే నని సెస్ లో మాత్రం అసిస్టెంట్ హెల్పర్లు అని పిలవడం వలన కార్మికుల ఆత్మ గౌరవాన్ని అవమానించడమేనని వారు అన్నారు అసిస్టెంట్ హెల్పర్ అనే పేరు పెట్టి అతి తక్కువ వేతనాలు ఇవ్వడం వంటి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని వారు వివరించారు. సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11 నుంచి ఈ నెల 14 వరకు 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు వారు ప్రకటించారు ఈ 72 గంటల్లో వివిధ రూపాల్లో నిరసనలు కూడా తెలియజేస్తామని ఇప్పటికైనా సెస్ చైర్మన్, సెస్ ఎం డి లు కలిసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తో సంప్రదింపులు చేసి సమస్యలు పరిష్కరించాలని వారు పేర్కొన్నారు సమావేశంలో సెస్ కమిటీ అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ కార్యదర్శి ఎస్ శ్రీనివాసరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం కోశాధికారి ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఒలిగె నర్సింగారావు



**దుగ్గొండి,నేటిధాత్రి:**ఆరె కులస్తుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన ఒలిగే నర్సింగా రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం దుగ్గొండి మండలంలోని గిన్నిబావి లో గల వందన గార్డెన్లో ఆరె కులస్తుల వరంగల్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగ్లీ శివాజీ అధ్యక్షతన నూతన జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని ప్రకటించారు. ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఒలిగే నర్సింగారావు, గౌరవ అధ్యక్షుడు గుండెకారి రవీందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు ఒలిగే నర్సింగారావు మాట్లాడుతూ ఆరె కులస్తుల ఐక్యత, అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. రాజకీయాల కతీతంగా ఆరె కుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా పరిధిలోని అన్ని మండలాలలోని ఆరె కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. తన ఎన్నికకు కృషిచేసిన రాష్ట్ర అధిష్టానానికి, సహకరించిన వివిధ మండలాల కుల పెద్దలకు నర్సింగారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జండా రాజేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్ రావు, కౌడగాని నరసింహరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెకారి రంగారావు, హింగే భుజంగర్ రావు, జిల్లా గౌరవ ఆధ్యక్షుడు సుకినే రాజేశ్వర్ రావు, మండల అధ్యక్షుడు లాండే రమేష్, కుసుంబా బాబురావు, ధూమాల సుధాకర్ రావు, డోలే చిన్ని,పకిడే బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు లు స్వీకరించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి,నేటిధాత్రి:**వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి సందర్భంగా వృద్ధులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఫిర్యాదులను దరఖాస్తులను నేరుగా స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను దరఖాస్తులను పరిశీలించి పెండింగ్ లో ఉ ంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి పి ఆర్ ఓ సీతారాం జిల్లా అధికారులు పాల్గొన్నారు



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**





# సంఘమిత్ర హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నేటిధాత్రి, వరంగల్ :
వరంగల్ జిల్లా దేశాయ్‌పేట్ రోడ్డులోని సంఘమిత్ర హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం. వెంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డి. మహేందర్ తెలిపారు.
ఈ సందర్భంగా నోబెల్ బహుమతి గ్రహీత, భౌతిక శాస్త్రవేత్త సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ, 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ద్వారా కాంతి పరిక్షేపణ సిద్ధాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప శాస్త్రవేత్త సి.వి. రామన్ అని పేర్కొన్నారు. భౌతిక శాస్త్రంలో చేసిన విశిష్ట సేవలకు గాను ఆయన 1930లో నోబెల్ బహుమతిని అందుకున్నారని తెలిపారు.
దేశంలో సైంటిఫిక్ టెంపర్, పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహం కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు.
ప్రిన్సిపాల్ మహేందర్ మాట్లాడుతూ, సైన్స్‌కు జీవితాంతం అంకితమైన మహనీయుడు సి.వి. రామన్ ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవాలని, వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి సాత్విక్ రాజ్ తయారుచేసిన ఎర్త్ క్వేక్ సెన్సార్ ను అభినందించిన కరస్పాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మహేందర్.

## వైఎంసీఏస్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో "మై స్టెప్స్ "

# డాన్స్ పోటీలు ఘన విజయవంతం



మై స్టెప్స్ డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో నిర్వాహకులు విగ్నేష్ కొరియోగ్రాఫర్ అండ్ ప్రశాంతి

హైదరాబాద్, నేటిధాత్రి :
యువతలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు వైఎంసీఏస్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మై స్టెప్స్ డాన్స్ మరియు ఫిట్‌నెస్ స్టూడియోలి నిర్వహించిన డాన్స్ పోటీలు సికింద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు మరియు యువ ప్రతిభావంతులు ఉత్సాహంగా పాల్గొని తమ నృత్య నైపుణ్యాలను ప్రదర్శించారు. కార్యక్రమానికి వైఎంసీఏస్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఈ. జయకర్ డానియెల్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా సినీ డాన్స్ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ మరియు లాతు యాదవ్ గబ్బర్ సింగ్ సాయి వాస్క్యులర్ , ఎండోవాస్క్యులర్ స్పెషలిస్ట్ డా. సంజీవరావు కె ప్రముఖ డెర్మటాలజిస్ట్ , కాస్మోటాలజిస్ట్ డా. శిల్ప పొన్నాడ వాస్క్యులర్ మరియు ఎండోవాస్క్యులర్ సర్జరీ టీమ్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ డా. లీనా జె మరియు జడ్జెస్ పవన్ సింగ్ చంప మాస్టర్ చిన్నారులను ప్రోత్సహించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథులు



మాట్లాడుతూ, నృత్యం కేవలం వినోదం మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం మరియు క్రమశిక్షణను పెంపొందించే శక్తివంతమైన కళారూపమని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే కళల పట్ల ఆసక్తి పెంచితే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు సృజనాత్మక ఆలోచనాభావం అభివృద్ధి చెందుతాయని తెలిపారు.
పోటీలను ప్రముఖ కొరియోగ్రాఫర్ మరియు ప్రోగ్రామ్ ఆర్గనైజర్ విగ్నేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, నిర్వాహకుడు పంజాల కిరణ్ కుమార్ సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. వివిధ వయస్సు విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీలలో పాల్గొన్న చిన్నారులు క్లాసికల్, ఫోక్, వెస్ట్రన్ మరియు ఫ్యూజన్ నృత్య రూపాల్లో ఆకట్టుకునే ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను అలరించారు.
పోటీల అనంతరం విజేతలకు ముఖ్య అతిథులు ట్రోఫీలు, బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తాయని అతిథులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహక బృందం, పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి అతిథులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. చివరగా నిర్వాహకులు అతిథులకు కృతజ్ఞతలు తెలుపగా, ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయిల్ దాడి

బీరూట్, నేటిధాత్రి:
లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయిల్ దాడి చేసింది. లెబనాన్‌లోని దాదాపు 50 గ్రామాల ప్రజలను ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ సైన్యం కోరింది. ఆ తర్వాత ఇరాన్ గల్ఫ్ దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ప్రతీకారం తీర్చుకుంది. బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇరాన్ క్షిపణి మరియు డ్రోన్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ హత్య, పునరావృత ఇజ్రాయిల్ దురాక్రమణలకు ప్రతీకారంగా లెబనాన్ మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ సరిహద్దు దాటి క్షిపణులు ప్రయోగించింది. ఈ మేరకు హెజ్బుల్లా ఒక ప్రకటనను విడుదల చేసింది. ఒక సంవత్సరానికి పైగా కాలం తర్వాత హెజ్బుల్లా ఇజ్రాయిల్‌పై దాడి చేసినట్లు ప్రకటించుకోవడం ఇదే తొలిసారి. ఈ దాడిలో ఒక ప్రక్షేపకాన్ని అడ్డుకున్నామని, మరికొన్ని బహిరంగ ప్రదేశాల్లో పడ్డాయని ఇజ్రాయిల్ రక్షణ దళాలు తెలిపాయి. ఈ ఘటనల్లో ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. 2024లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ



ఒప్పందం కుదిరింది. దీని ద్వారా ఇజ్రాయిల్ మరియు హెజ్బుల్లా మధ్య ఏడాదికిపైగా కొనసాగిన ఘర్షణలకు ముగింపు పలికింది. ఆ సమయంలో ఇజ్రాయిల్ దాడులు హెజ్బుల్లాను గణనీయంగా బలహీనపరిచినట్లు విశ్లేషకులు భావించారు. అయితే, అప్పటి నుంచి ఒప్పంద ఉల్లంఘనలపై ఇరుపక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, బీరూట్ దక్షిణ శివార్లలో వేలాది హెజ్బుల్లా మద్దతుదారులు ఇరాన్ సుప్రీం నాయకుడికి నివాళులర్పించారు.

# మురుగు కూపంగా 'రామ్ నగర్'.. పట్టించుకోని పాలకులు!

- వ్యాధుల బారిన పడుతున్న చిన్నారులు, వృద్ధులు
- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం





గోవిందరావుపేట,నేటిధాత్రి:
ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం రామ్ నగర్ గ్రామ పరిస్థితి ప్రస్తుతం అస్తవ్యస్తంగా తయారైంది. గత 26 నెలలుగా గ్రామంలో పారిశుద్ధ్యం పడకేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరు నిల్వ ఉండి, పిచ్చి మొక్కలు పెరిగి గ్రామం దుర్గంధ భరితంగా మారింది. సైడ్ డ్రైనేజీలు సరిగా లేక మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనివల్ల గ్రామంలో చిన్నపిల్లలు, వృద్ధులు వాంతులు, విరోచనాలు మరియు విష జ్వరాల బారిన పడుతున్నారు.
సమస్యపై గ్రామ అభివృద్ధి అధికారిని ప్రశ్నిస్తే, పరిష్కరించాల్సింది పోయి "ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ దురుసుగా సమాధానం ఇస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లకు పైగా వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో విష సర్పాలు, కుక్కల భయంతో ప్రజలు గజగజలాడుతున్నారు.
కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అడిగినా అధికారులు పట్టించుకోవడం లేదని. మా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.

**రామ్ నగర్ గ్రామస్తుల డిమాండ్.**

గ్రామంలో విష జ్వరాలు ప్రబలకుండా తక్షణమే ఫాగింగ్ (దోమల పిచికారీ) చేయించాలని, డ్రైనేజీలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుని, గ్రామాన్ని ఆరోగ్య సంక్షోభం నుండి కాపాడాలని రామ్ నగర్ వాసులు వేడుకుంటున్నారు.

# అనిశ్చితిలో ఇరాన్ భవితవ్యం

డెస్క్,నేటిధాత్రి:
అమెరికా యుద్ధ దాహానికి ప్రపంచం వణుకుతోంది. బడిత ఉన్నోడిదే బర్రె అన్నచందంగా అమెరికా తన ఆయుధాలతో ప్రపంచాన్ని బెదిరిస్తోంది. దారికి రాని వారిపై దాడికి తెగిస్తోంది. మొన్న వెనిజువెలా, ఇప్పుడు ఇరాన్ దేశాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ దేశాల్లో అస్థిరతను సృష్టించడం, తమ దారికి తెచ్చుకోవడం అలవాటుగా చేసుకుంది. ఆయుధాలు లేదా, సుంకాలతో బెదరిస్తోంది. భారత్‌ను కూడా ఇదే తరహాలో ఇబ్బందులు పెడుతోంది. తాజా యుద్ధంతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాలి. స్వతహాగా ఆలోచన చేయాలి. గతంలో ఇరాక్‌ను ధ్వంసం చేసిన అమెరికా ఇప్పుడు ఇరాన్‌ను తుదముట్టిం చింది. రేపు ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇది నయా నియంతల కాలంగా మారింది. ఓ వైపు అమెరికా, మరోవైపు ఇజ్రాయిల్ కలసి ఆడుతున్న యుద్ధంలో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టేలా ఉంది. అయితే ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా హమాస్, హిజ్బుల్ సంస్థలను ప్రోత్సహించి ఇజ్రాయిల్ పతనాన్ని కోరుకుంది. ఇరాన్‌ను అభివృద్ధి చేసుకునే పనిని వదిలి ఇజ్రయిల్‌తో పంతం పెట్టుకుంది. అణు కార్యక్రమాలను విస్తరించుకుంది. అదే ఇప్పుడు ఖమేనీ పతనానికి దారితీసింది. దశాబ్దాల పాటు తిరుగులేని రీతిలో ఇరాన్‌ను శాసించిన అగ్ర నాయకుడు ఖమేనీ..ప్రత్యర్థి దాడిలో సులువుగా ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యపరయడం లేదు. ఎందుకంటే కొన్ని నెలలుగా ఖమేనీ కదలికలపై దృష్టి పెట్టిన అమెరికా, ఇజ్రాయెల్ మట్టుపెట్టగలిగాయి. ఆధునిక సాంకేతికతతో ఖమేని ప్రాంతాన్ని గుర్తించి దాడి చేసారు. అమెరికా దాడులు దాదాపు ఖాయమని కొద్ది రోజులుగా స్పష్టమవుతున్నా ఆయనను సురక్షితంగా ఉంచడంలో అక్కడి అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యింది. అమెరికా అందించిన రహస్య సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్.. శనివారం మెరుపు వేగంతో స్పందించి దాడికి దిగడంతో తప్పించుకోవడానికి ఖమేనీకి అవకాశం దక్కలేదు. తమ అణు కేంద్రాలను తొలుత లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ నిఘా వర్గాలు భావించాయి. కానీ తొలి దాడి నేరుగా ఖమేనీపైనే జరుగుతుందని ఊహించలేకపోయాయి. ఈ క్రమంలో ఇరాన్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఇరాన్ తన ఛాందసవాద పంథాను వీడాలి. ఉగ్రవాదులను ప్రోత్సహించి, ఇతర దేశాలపై పురిగొల్పే విధానాల నుంచి తప్పుకోవాలి. ప్రజలంతా ఎవరికి తోచినట్లు వారు బతికేలా చేసుకోవాలి. పాకిస్తాన్ కూడా ఇలాగే ఉగ్రవాదులను ఎగదోస్తూ వచ్చింది. చివరకు సహనం నశించిన భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు చేసింది. అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి మారింది. అఫ్ఘాన్‌తోఓ కయ్యానికి దిగింది. ఇది దేశాన్ని అతలాకుతలం చేస్తుందన్న విషయం గుర్తించడం లేదు. ఇక ఇరాన్ కూడా ఛాందసవాద భావాలతో రగిలిపోతోంది.



ఖమేనీ రాకతో ఇరాన్ మళ్లీ మతఛాందసవాదంలోకి నెట్టబడింది. అక్కడ ప్రజలు ఇటీవలే ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది హతం అయ్యారు. అంతర్గతంగా కూడా ఇరాన్ నాయకత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమెరికా కూడా పాచిక వేసి ఖమేనీని మట్టు పెట్టింది. గత ఏడాది ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడికి సన్నద్ధమవుతున్న తరుణంలోనే.. ఖమేనీ ఎక్కడ దాగున్నారో తమకు తెలుసని, కావాలనుకుంటే ఆయనను చంపగలిగి ఉండేవారమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. నాటి నుంచి ఈ పటిష్ట నిఘా నెట్‌వర్క్‌ను అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ కొనసాగించింది. గత ఏడాది 12 రోజుల యుద్ధం సమయంలోనే ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ దళం మధ్య కమ్యూనికేషన్ సాగుతున్న తీరు, అత్యవసర సమయాల్లో వారు చేపడుతున్న చర్యల గురించి మరింత ఎక్కువగా తెలుసుకుంది. ఆ సమాచారం ఆధారంగా తన నిఘా సామర్థ్యానికి సీఐఏ పదును పెట్టింది. తద్వారా.. ఖమేనీ కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించడం, తదుపరి అడుగుల గురించి మరింత కచ్చితత్వంతో అంచనాలు వేయగలిగే సత్తాను సాధించింది. ఖమేనీ కదలికలపై అత్యంత విశ్వసనీయ సమాచారాన్ని సీఐఏ.. ఇజ్రాయెల్‌తో పంచుకుంది. ఆ వెంటనే ఇంటెలిజెన్స్, సైనిక ప్రణాళికపై కసరత్తు మొదలైంది. ఖమేనీ భేటీ శనివారం సాయంత్రం ఉండొచ్చని తొలుత అమెరికా, ఇజ్రాయెల్ దళాలు భావించాయి. అయితే ఆ సమావేశం ఉదయమే జరుగుతున్నట్లు చివరి నిమిషంలో ఇజ్రాయెల్ నిఘా అధికారులకు సమాచారం అందింది. దీంతో శనివారం ఉదయమే టెహ్రాన్‌పై విరుచుకుపడాలని నిర్ణయించు కున్నారు. ఖమేనీపై దాడితో యుద్ధాన్ని ప్రారంభించాలని తీర్మానించుకున్నారు. పోరు మొదలయ్యాక ఆయన బంకర్‌లో తలదాచుకోవచ్చన్న భావనకు అమెరికా, ఇజ్రాయెల్‌లు వచ్చాయి. ఆ సమయంలో ఇరాన్ జాతీయ భద్రతా అధికారులు ఒక భవనంలో.. ఖమేనీ మరో భవనంలో ఉన్నారు. అయినా ఇరాన్ సుప్రీం నేత నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించిన జెట్‌లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. ఖమేనీ ప్రాంగణం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు నిర్ధారించాయి. దానిపై 30 బాంబులను ప్రయోగించి నట్లు తెలుస్తోంది. ఖమేనీపై దాడికి శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను కూడా వాడినట్లు వార్తలు వస్తున్నాయి.

ఇప్పుడు భవిష్యత్ ఏంటన్నది ఇరాన్ ఆలోచించాలి. ఇరాక్ పతనమైనట్లే ఇరాన్ కూడా పతనమవుతుందా లేక లేచి నిలబడుతుందా అన్నది చూడాలి. ఆయుధ పోటీలో ఇప్పుడు ఈ యుద్ధం పరాకష్టగా చూడాలి. ఇరాన్ ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోన తదుపరి నాయకత్వం చేయాలి. ప్రపంచ దేశాల్తో తనకుంటూ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం ఇరాన్‌కు భారీ దెబ్బ! 37 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఆయన సేవలను కోల్పోవడంతో టెహ్రాన్ ప్రస్తుతం కొంత ఉక్కిరిబిక్కిరి అవుతుందనడంలో సందేహం లేదు. అయితే- ఖమేనీ కన్నుమూసినంత మాత్రాన.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశిస్తున్నట్లుగా ఇరాన్‌లో ఇప్పటికిప్పుడు అధికార మార్పిడి జరిగే అవకాశాలు మాత్రం లేవు! సుప్రీం లీడర్ లేకపోయినా పాలనా వ్యవహారాలు సజావుగా సాగేందుకు అవసరమైన వ్యవస్థ అందుబాటులో ఉ ండటం, కొత్త పాలకుడి నియామకానికి స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉండటమే అందుకు కారణం. ఖమేనీ మరణంతో ఇప్పటికే ఈ మండలి చేతుల్లోకి ఇరాన్ పాలనా బాధ్యతలు వెళ్లాయి. ఇందులో దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, న్యాయ వ్యవస్థ అధిపతి ఘొలామ్ హొసేన్ మొహ్సెనీ ఎజెహీలకు తోడు తృతీయ సభ్యుడిగా ఆయతుల్లా అలీ రెజా అరాఫీ ప్రస్తుతం ఎంపికయ్యారు.
1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది. అప్పుడు సుప్రీం లీడర్‌గా ఆయతుల్లా రూహుల్లా ఖొమైనీ నియమితులయ్యారు. 1989లో ఆయన చనిపోయాక.. ఖమేనీకి ఆ పదవి దక్కింది. ఖమేనీ కుమారులలో ఒకరైన 56 ఏళ్ల ముజ్తబా ఖమేనీ ప్రస్తుతం దేశాధినేత అవుతారనే ప్రచారం జరుగుతోంది. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ ముజ్తబాకు లేదు. ఆయన్ను సుప్రీం లీడర్‌గా నియమిస్తే మతపెద్దల కమిటీపై దేశ ప్రజల్లో ఆగ్రహం పెరగొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని కూడా పలువురు చెబుతున్నారు. ఇకపోతే తిరుగుబాటు చేయాలన్న ట్రంప్ సూచనలను ఇరాన్ ప్రజలు అంగీకరించరు. కాబట్టి ప్రస్తుతం అమెరికాను విశ్వసించి ఇరాన్‌వాసులు తిరుగుబాటు చేసే అవకాశాలు లేనట్టే! కొత్త నాయకత్వం ఎవరికి దక్కినా ఇరాన్ పునర్నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగాలి.

# కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

- బాంబు దాడిలో ధ్వంసమైన గాంధీ ఆస్పత్రి
- 165కు చేరుకున్న పాఠశాల దాడి మృతులు



టెహ్రాన్, నేటిధాత్రి:
అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ రోరింగ్ లయన్' లో భాగంగా సోమవారం తెల్లవారుజామున ఉత్తర టెహ్రాన్‌లో ఉన్న గాంధీ హాస్పిటల్ పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడిలో భవనం చాలా వరకు దెబ్బతింది. బాంబుల తాకిడికి కిటికీలు పగిలిపోయి, వార్డుల నిండా శిథిలాలు పేరుకుపోయాయి. దట్టమైన పొగలు వెలువడటంతో హాస్పిటల్ లో ఉన్న రోగులు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ రాజధాని టెహ్రాన్ యుద్ధ జ్వాలలతో అట్టుడుకుతోంది. ఓ వైపు బాంబు దాడులు జరుగుతున్నా నర్సులు తమ ప్రాణాలకు తెగించి ఇన్సులేటర్లలో ఉన్న నవజాత శిశువులను,ఐసీయూలోని చిన్నపిల్లలను చేతులతో పట్టుకొని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఘటనపై ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ టెడ్రోస్ అధనామ్ స్పందించారు. ఆసుపత్రులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అన్నారు. ఇలాంటి దాడులను అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇదిలావుంటే ఇరాన్‌లోని మినాబ్ ప్రావిన్స్‌లోని ఒక ప్రాథమిక పాఠశాలపై ఇజ్రాయిల్ దాడిలో మరణించిన వారి సంఖ్య 165కి పెరిగిందని ఇరాన్ మీడియా నివేదించింది. దక్షిణ ఇరాన్‌లోని హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని మినాబ్‌లోని షాజారే తయ్యిబె బాలికల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఈ దాడి జరిగింది. 96 మంది గాయపడ్డారని ఐఆర్ఎన్ఏ వార్తా సంస్థ నివేదించింది. దాడి జరిగిన ప్రదేశంలో శోధన, రక్షణ చర్యలు ముగిశాయని మినాబ్ కౌంటీ గవర్నర్ తెలిపారు. బాలికల పాఠశాలపై దాడి వార్తలను ఇజ్రాయిల్ ఖండించింది. నివేదికలను పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ట్విట్టర్‌లో దాడికి సంబంధించిన ఫోటోను పంచుకున్నారు. ఇజ్రాయిల్, అమెరికా శనివారం ఇరాన్‌పై ఉమ్మడి దాడిని ప్రారంభించాయి. ఈ దాడిలో ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ మరియు ఇతర సీనియర్ సైనిక అధికారులు మరణించారు.

# కువైట్‌లో కూలిన అమెరికన్ ఫైటర్ జెట్

## తామే కూల్చామని ఇరాన్ ప్రకటన



కువైట్, నేటిధాత్రి:
అమెరికా సైనిక యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ తెలిపింది. అమెరికా ఎఫ్–15 యుద్ధ విమానం కువైట్ గగనతలంలో కూలిపోయింది. విమానం కూలిపోయే ముందు పైలట్ విమానంలో నుండి బయటకు వెళ్లాడని అంతర్జాతీయ మీడియా నివేదిస్తోంది. పైలట్ స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. విమాన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు విడుదలయ్యాయి. విమానం మంటల్లో చిక్కుకుని పడిపోతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ఇరాన్ ఒకేసారి ఇజ్రాయిల్, గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణులను ప్రయోగించడం ద్వారా తన దాడులను కొనసాగిస్తోంది. కువైట్ ఇంటిగ్రేటెడ్ పెట్రోలియం ఇండస్ట్రీస్ కంపెనీ సోమవారం విమానం శిథిలాలు మినా అల్ అహ్మది శుద్ధి కర్మాగారంలోకి పడ్డాయని ధృవీకరించింది. ఇద్దరు కార్మికులు గాయపడ్డారని కిపిక్ తెలిపింది. ఈ ప్రాంతంలో మోహరించిన ఎంఐఎం–104 పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థ ద్వారా విమానం ప్రమాదవశాత్తూ కూలిపోయిందని అనుమానిస్తున్నారు. పేట్రియాట్ అనేది బాలిస్టిక్ క్షిపణులు, శత్రు విమానాలను కూల్చివేసేందుకు సాధారణంగా ఉపయోగించే అధునాతన వ్యవస్థ. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా వైమానిక స్థావరాలున్న గల్ఫ్ దేశాలపై కూడా క్షిపణి దాడులకు దిగింది. యూఏఈ, కువైట్, బహ్రెయిన్, ఖతార్ తదితర దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులు చేసింది. కాగా, సోమవారం శత్రు దేశానికి చెందిన ఓ ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్టు ఇరాన్ ప్రకటించింది. కువైట్ గగనతలంలో ఎగురుతున్న ఒక ఎఫ్–15 ఫైటర్ జెట్‌ను తమ క్షిపణి వ్యవస్థతో కూల్చివేసినట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇరాన్ విడుదల చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియో ప్రకారం.. ఓ యుద్ధ విమానం మంటల్లో చిక్కుకుని నెమ్మదిగా కిందకు పడిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ విమానం అమెరికాదా లేక ఇజ్రాయెల్‌దా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పైలట్లు ఇద్దరు పారా చూట్ల సాయంతో క్షేమంగా బయటపడినట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే, ఈ యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తున్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రికత్తలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఇరాన్, అమెరికా మద్దతు కలిగిన ఇజ్రాయెల్ మధ్య దాడులు, ప్రతిదాడులు మూడో రోజుకు చేరుకున్నాయి. యుద్ధం ప్రారంభమైన మొదటి రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ కూడా దాడులు ప్రారంభించింది

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999